www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
15.02.2024
సంపుటి:2 సంచిక:125

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# రేవంత్.. దిగిపో

## నేను ముఖ్యమంత్రి అవుతా

- కాళేశ్వరం గురించి నోటికొచ్చినట్టు వాగొద్దు
- కోడిగుడ్డు మీద ఈకల పీకొద్దు
- కాళేశ్వరంతో ఎన్ని ఎకరాలకు నీరొస్తుందో రైతులకు తెలియదా?
- కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు కొట్టుకుపోలేదా?
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడు తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

నిజానికి కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్‌లు, 203 కి.మీ. టన్నెల్స్, 1531 కి.మీ. గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు.. వీటన్నింటి సమూహమే కాళేశ్వరం. మీరు మేడిగడ్డకు ఎమ్మెల్యేలను తీసుకుపోయినప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ను చూయిస్తే బాగుండేది. కోడిగుడ్డు మీద ఈకలను పీకిన చందంగా, బురద రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్

..మిగతా 2 లో

# మరో పదేండ్లు నేనే సీఎంగా ఉంటా



- వాళ్లు అధికారంలోకి ఎలా వస్తారో చూస్తా..
- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేత
- నిరుద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

పదేండ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేండ్లు ఉండడం పక్కా.. ఇక ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తయిన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ సీఎంగా మరో పదేండ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ కి ధైర్యం లేదని.. కానీ నల్గొండ పోయి మాట్లాడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు.. పాలిచ్చే బర్రెని కాదని దున్నపోతును తెచ్చుకున్నారని కేసిఆర్ అంటున్నారు.. నిన్న అసెంబ్లీలో అటెండర్ రేసు గుర్రం వచ్చిందని చెప్పాడంటూ కౌంటర్ ఇచ్చారు. చచ్చిన పామును చంపే అలవాటు తమకు లేదన్నారు. 10 ఏండ్ల కిందనే కేసీఆర్‌పెట్టిన సంతకాలు ఇప్పుడు గుదిబండగా మారాయని.. అడ్డా మీద కొట్లడటం కాదు చట్ట



సభలోకి రావాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్స్ కు రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయిని మాట వినిపించకుడదని.. గంజాయిపై ఉక్కుపాదం మోపాలంటూ పిలుపునిచ్చారు. డిసెంబర్ 7న ఇదే వేదికలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధి సమక్షంలో ప్రమాణం చేసినపుడు ఎంత ఆనందం కలిగిందో.. నియామక పత్రాలు అందిస్తుంటే.. అంతకంటే ఎక్కువ ఆనందంగా ఉందంటూ వ్యాఖ్యానించారు. తమకు కుటుంబం అంటే తెలంగాణ ప్రజలని.. పరీక్షలు రాసి ఎదురుచూసి నిరాశకు గురైన వారికి అండగా ఉండాలని కాంగ్రెస్ భావించిందన్నారు.

2014 లో రాష్ట్రం వచ్చాక నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు వస్తాయని భావించారని.. అలా రాలేదన్నారు. గత ప్రభుత్వం వారి కుటుంబం గురించే ఆలోచించిందని.. న్యాయస్థానాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించే అవగాహన గత ప్రభుత్వ పెద్దలకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అందరి సమస్యలపై దృష్టి పెట్టామని.. అందరికీ తాను అండగా ఉంటానని.. ఎలాంటి సమస్యా రానియ్యనంటూ పేర్కొన్నారు. స్టాఫ్ నర్స్, సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చాం.. నేడు కానిస్టేబుల్ నియామకాల పత్రాలు ఇస్తున్నాం.. నిరుద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ డైలాగ్ వార్ పీక్స్‌కు చేరింది. కోమటిరెడ్డి రాజగోపాల్ అనుచిత వ్యాఖ్యలపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేయగా.. రేవంత్ రెడ్డి కల్పించుకుని మాట్లాడారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పద్ధతా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా.. మీ బుద్ధి మారలేదన్నారు. మేడిగడ్డ కుంగిపోతే నీరు నింపడానికి అవకాశం ఉందా అని ప్రశ్నించారు. సాగునీటి పారుదల శాఖను చూసిన కేసీఆర్, హరీష్ రావుకు పెత్తనం ఇస్తాం.. మేడిగడ్డలో నీరు నింపి.. అన్నారం, సుందిళ్లకు ఎత్తిపోసే బాధ్యతను అప్పగిస్తామన్నారు. మేడిగడ్డ కుంగిపోయి కుప్పకూలుతుంటే నీరు నింపటం ఎలా సాధ్యమవుతుందన్నారు. కాళేశ్వరం మొత్తం దెబ్బతిని రూ.94 వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభకు రాకుండా పారిపోయాడన్నారు. ప్రతిపక్ష నేత వస్తే రేపు సాయంత్రం వరకైనా చర్చిస్తామన్నారు. కేసీఆర్ ను చంపాల్సిన అవసరం ఎవరికి ఉందన్నారు. చచ్చిపోయిన పామును ఎవరు చంపుతారన్నారు. కేసీఆర్ అనే పాము మొన్న ఎన్నికల్లో చనిపోయిందన్నారు. కేసీఆర్ సభకు వస్తే చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.





# పెద్దల సభకు రేణుక చౌదరి, అనిల్ కుమార్

- కాంగ్రెస్ హైకమాండ్ సంచలన నిర్ణయం
- రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన పార్టీ
- ఏప్రిల్‌తో ముగియనున్న రాజ్యసభ మెంబర్ల పదవీకాలం
- రాజస్థాన్‌నుంచి బరిలో సోనియా గాంధీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ పేర్లను ఖరారు చేస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుపెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాలలో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ రెండో ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్‌ను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేశ్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్,

..మిగతా 2 లో

# బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా రవిచంద్ర

- రెండో సారి నామినేట్‌చేసిన బీఆర్ఎస్ చీఫ్‌కేసీఆర్
- గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రవిచంద్ర

..మిగతా 2 లో



# 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విశాలభారతి,హైదరాబాద్:**

పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో బదిలీల పర్వం కొనసాగుతోంది. మంగళవారం 40 మంది మున్సిపల్ కమిషనర్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.. బుధవారం మరో 74 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పురపాలక శాఖ ఈ బదిలీలు చేపట్టింది. తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా ప్రభుత్వం భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో 105 మందిని బదిలీ చేసింది. సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆబ్కారీశాఖలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లకు బదిలీ ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే పెద్ద ఎత్తున తహశీల్దార్లను ట్రాన్స్‌ఫర్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహశీల్దార్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ అయ్యారు.



# సికింద్రాబాద్ లో ఎన్ఈఎల్ఐటీ సెంటర్లు

- తిరుపతిలోనూ విరివిగా ఏర్పాటు
- రాబోయే మూడేండ్లలో 5 వేల మందికి శిక్షణ
- టెక్నాలజీ కంపెనీలకు తీరనున్న మానవ వనరుల కొరత
- రైల్వే మంత్రికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఐటీ ఎగుమతులు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు సంబంధించి.. భారతదేశం మరింత పురోగతిని సాధించేందుకు అవసరమైన మానవ వనరుల అభివృద్ధి దిశగా తెలుగు రాష్ట్రాల్లో రెండు కీలక కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందల కొద్దీ నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఉన్నప్పటికీ, ఆయా రంగాల్లో అత్యున్నతస్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్య శిక్షణను అందించే కేంద్రాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకుని ఇన్ఫర్మేషన్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ టెక్నాలజీ సంబంధిత రంగాలలో అత్యున్నతస్థాయి శిక్షణను అందించే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటీ) సెంటర్ల ఏర్పాటుకోసం కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పలుమార్లు చర్చించారు. కాగా ఈ సెంటర్లను సికింద్రాబాద్, తిరుపతిల్లో ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎన్ఐఈఎల్ఐటీ చెన్నై ఆధ్వర్యంలో కార్యకలాపాలు నిర్వహించనున్న ఈ కేంద్రాల కార్యకలాపాలు తక్షణమే ప్రారంభించనున్నట్లు ఐటీ, టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాబోయే 3 సంవత్సరాల కాలంలో కనీసం 5,000 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతోంది. తెలుగు రాష్ట్రాలలోని యువతకు,

..మిగతా 2 లో



# అసెంబ్లీ వేదిక దూషణలకే పరిమితమైంది

- హామీలను ఎలా అమలుచేస్తారో చెప్పలే
- మేనిఫెస్టోలో పెట్టిన హామీలు బడ్జెట్ లో ఏవీ?
- రాష్ట్రాన్ని ధ్వంసం చేసినందుకే బీఆర్ఎస్‌ను ఓడించారు
- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎలా అమలు చేస్తుందనేది ఇప్పటి వరకు చెప్పలేదని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన బుధవారం సభలో పలు అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్.., రాష్ట్రాన్ని ధ్వంసం చేసినందుకే ఆ పార్టీని ఓడించారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే హామీలిచ్చారు తప్పితే.. వాటిని ఎలా అమలు చేస్తారో చెప్పలేదని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలను బడ్జెట్ లో పెట్టలేదని ధ్వజమెత్తారు. సభ కేవలం దూషణాలకే పరిమితమైందని విరుచుకుపడ్డారు. రెవెన్యూ ఎలా పెంచుతారో చెప్పలేదని పేర్కొన్నారు. 6 గ్యారెంటీల అమలుకే 1 లక్ష 500 కోట్లు కావాల్సి ఉంటుందని ఆయన అంచనా వేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ జగన్నాటకమాడుతూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్ అని, మోసం చేసే బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. బీసీలకు లక్షకోట్లు కేటాయిస్తామని కేవలం రూ.8 కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన ఎద్దేవా చేశారు. ఇక నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. కుల గణను స్వాగతిస్తున్నట్లు ఏలేటి తెలిపారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharathi.com
జనరల్ న్యూస్


# రేవంత్.. దిగిపో

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని..**

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద పచ్చని పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని చెప్పారు.

**గతంలో పిల్లర్లు, బ్యారేజీలు కొట్టుకుపోలేదా..?**

మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తీవ్రంగా ఖండిస్తున్నాం ఆ సంఘటనను అని తాము అసెంబ్లీలో ఇప్పటికే చెప్పాం. ఏ విచారణకైనా సిద్ధమని మేం అసెంబ్లీలో చెప్పాం. దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పాం. కానీ పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరాం. కానీ ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోంది. గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారు. మన ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోయింది. తిరిగి పునరుద్ధరించారు. తిరిగి 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయింది. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయింది. 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయింది. 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాళ్టికి కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఏదన్న మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారు. రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# సికింద్రాబాద్ లో ఎన్ఈఎల్ఐటీ సెంటర్లు

**మొదటిపేజీ తరువాయి**

ఇంజినీరింగ్ విద్యార్థులకు, సంబంధిత రంగాల్లో ముందుకు వెళ్లాలని చూస్తున్న నిరుద్యోగులకు ఈ కేంద్రాలు మంచి అవకాశంగా మారనుంది. ఎంతో అత్యున్నతస్థాయి శిక్షణను అందించే ఈ కేంద్రాలలో శిక్షణను పూర్తి చేసుకున్న వారికి టెక్నాలజీ కంపెనీల్లో మంచి ఉద్యోగ అవకాశాలు కూడా లభించనున్నాయి. ఎన్ఐఈఎల్ఐటీ అనే సంస్థ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇతర అనుబంధ కోర్సులలో మెరుగైన శిక్షణను అందిస్తుంది. ఆయా రంగాలలో ఉపాధిని అన్వేషించే విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందించి ఆయా కంపెనీలకు కావలసిన మానవ వనరులను అందుబాటులో ఉంచటంలో ఎన్ఐఈఎల్ఐటీ కీలకపాత్రను పోషించనుంది. కాగా సికింద్రాబాద్, తిరుపతి నగరాలలో ఎన్ఐఈఎల్ఐటీ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదముద్ర పడటంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర

- **రెండో సారి నామినేట్ చేసిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్**
- **– గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రవిచంద్ర**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

వద్దిరాజు రవిచంద్రను రాజ్యసభ స్థానానికి బీఆర్ఎస్ ,ఈఫ్, సీఎం కేసీఆర్ నామినేట్ చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర పేరును బీఆర్ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు ప్రతిపాదించారు. బుధవారం పార్టీ సీనియర్ నేతలతో చర్చించి రవిచంద్ర అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. రవిచంద్ర గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. భారత ఎన్నికల సంఘం తెలంగాణ నుంచి మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలను నిర్వహిస్తోంది, వీటికి ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ పత్రాల దాఖలుకు ఫిబ్రవరి 15 చివరి తేదీ. బీఆర్ఎస్ ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుండడంతో మూడు స్థానాలకు ఎన్నికలు అనివార్యమయ్యాయి.

ఖాళీగా ఉన్న మూడు స్థానాల్లో కాంగ్రెస్ రెండు స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించగా, అసెంబ్లీలో తమకున్న బలం ఆధారంగా బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ చేయాలని నిర్ణయించుకుంది. వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) తెలంగాణకు చెందిన గ్రానైట్ వ్యాపారవేత్త. ఆయన 2019లో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. రవిచంద్రను 2022 బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా ఖరారు చేసింది. ఈ రాజ్య సభ ఉప ఎన్నికలో ఒక నామినేషన్ దాఖలు కావడంతో రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. రాజ్యసభ నామినేషన్ల గడువు రేపటితో ముగియనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోని 56 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. ఇందులో తెలంగాణ నుంచి మూడు ఖాళీలు ఉన్నాయి.

# బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



నెలరోజుల ఉత్కంఠ అనంతరం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని శాసనసభాపక్ష నేతగా బీజేపీ అధిష్టానం బుధవారం నియమించింది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కామారెడ్డి ఎమ్మెల్యే కె వెంకట రమణారెడ్డిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌లుగా నియమించినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ముధోలే ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను శాసనసభా పక్ష కార్యదర్శిగా నియమించారు. పార్టీ చీఫ్ విప్‌గా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, విప్‌గా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూరయ్యనారాయణ గుప్తా నియమితులయ్యారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిని పార్టీ కోశాధికారిగా నియమించారు.

కాగా.. ఏలేటి మహేశ్వర రెడ్డి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో ఆయన ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే అసెంబ్లీ బీఏసీ సమావేశానికి 8 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరిని పిలవాలని ఆ పార్టీ శాసనసభ్యులు స్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డిని పిలవాలని బీజేపీ ఎమ్మెల్యేలంతా సంతకాలు చేసిన లేఖను స్పీకర్‌కు అందించిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వరరెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. దీనిని బట్టి బీజేపీ శాసనసభా పక్షనేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి పేరును బీజేపీ హై కమాండ్ ఖరారు చేసింది.

# మహా వికాస్ అఘాడీతోనే పోటీ

- **కాంగ్రెస్లో ఎన్సీపీ విలీనంపై సుప్రియా సూలే**
- **కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయం**
- **కొత్త పేరు-కొత్త గుర్తుతో ప్రజల్లోకి**



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం ఏ ఇతర రాజకీయ పార్టీలో కూడా విలీనం కాబోదని ఆ పార్టీ లోక్సభ సభ్యురాలు సుప్రియ సూలే తేల్చి చెప్పారు. శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. "మా వర్గం ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాదు. మహా వికాస్ అఘాడీలో పొత్తుతోనే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం" అని సుప్రియ తెలిపారు. కాంగ్రెస్లో ఎన్సీపీ పార్టీ విలీనం కానుందన్న వార్తల నేపథ్యంలో ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు అనిల్ దేశ్ముఖ్, రాజేశ్ తోపే, ఎంపీలు అమోల్ కోల్హే, శ్రీనివాస్ పాటిల్‌తోపాటు తదితరులు హాజరయ్యారు. ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్) కాంగ్రెస్ పార్టీలో విలీనం కానుందన్న వార్తలను అనిల్ దేశ్‌ముఖ్ ఖండించారు. కాంగ్రెస్లో తమ వర్గం విలీనమయ్యే అవకాశం కూడా లేదని చెప్పారు. అ విషయంపై సమావేశంలో ఎలాంటి చర్చ జరగలేదని తెలిపారు. కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. తమ పార్టీ విలీనంపై వస్తున్న వార్తలు తప్పని, కొత్త పేరు కొత్త గుర్తుతో ప్రజల్లోకి వస్తామని మరో నాయకుడు ప్రశాంత్ జగ్తాప్ ప్రకటించారు. ఫిబ్రవరి 24న పుణెలో జరగనున్న ఇండియా కూటమి ర్యాలీపై చర్చలు జరిపామని తెలిపారు. ఇక పార్టీ ఎవరిదనే విషయమై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు గడియారం వారికే కేటాయించింది. ఎన్సీపీ సంస్థాగత నిబంధనలు, నిర్మాణం, శాసనసభ్యుల సంఖ్య తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాన్ని వెలువరించినట్లు ఈసీ తెలిపింది. శరద్ వర్గానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ చంద్ర పవార్ అనే పేరు కేటాయించింది.

# పెద్దల సభకు రేణుక చౌదరి, అనిల్ కుమార్

**మొదటిపేజీ తరువాయి**





జిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ లాంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నామినేషన్లను ధృవీకరించింది. ఏఐసీసీ విడుదల ప్రకారం, రాజస్థాన్ నుంచి సోనియా గాంధీ, బీహార్ నుంచి డాక్టర్ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు.

హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హందోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రముఖ రాజకీయ నాయకురాలు, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్‌మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ నామినేషన్లు వచ్చాయి. 2018లో బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అఖిలేశ్‌ప్రసాద్ సింగ్, ప్రస్తుతం డిసెంబర్ 5, 2022 నుంచి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వంలో సామాజిక న్యాయ శాఖ మాజీ మంత్రి చంద్రకాంత్ హందోరే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు.అదనంగా, కాంగ్రెస్ కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్‌లను నామినేట్ చేసింది. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్, తెలంగాణ నుంచి రేణుకా చౌదరి, ఎం. అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారయ్యాయి.. నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు ఫిబ్రవరి 15, ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 27న వెల్లడికానున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు గడువు విధించింది ఎన్నికల సంఘం.. ప్రస్తుత రాజ్యసభ ఎంపీల పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది.

**సీనియారిటీకి దక్కిన గౌరవం..**

రేణుకా చౌదరి రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. 1984లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె 1986లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికల్లో బంజారాహిల్స్ నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. 1986 నుంచి 98 వరకు రెండు సార్లు రాజ్యసభ సభ్యురాలిగా పనిచేశారు. 1999, 2004లో ఖమ్మం లోక్‌సభ నియోజవకర్గం నుంచి ఎన్నికయ్యారు. హెచ్‌డీ దేవెగౌడ ప్రభుత్వంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. 2004లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా, 2006 నుంచి కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నుంచి పోటీ చేసి నామా నాగేశ్వర రావు చేతిలో ఓడిపోయారు. సీనియర్ నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రేణుకా చౌదరికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ అవకాశమిచ్చింది.

**యువనాయకుడిగా అనిల్ గుర్తింపు**

సికింద్రాబాద్ మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. 2015 నుంచి 2020 వరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో భారాస ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళనలు చేశారు. ఆ తర్వాత యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2023లో అదే నియోజవకర్గం నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్‌లో వన్ ఫ్యామిలీ.. వన్ టికెట్ ఫార్ములా అమలు చేయడంతో ముషీరాబాద్ సీటును తండ్రికోసం త్యాగం చేశారు. తాజాగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలతో పాటు యాదవ సామాజిక వర్గం కావడం.. రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక కావడానికి కలిసొచ్చినట్టు భావిస్తున్నారు.

# బంద్ ను జయప్రదం చేయండి



**సూర్యాపేట, విశాలభారతి:** మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ బారత్ బంద్ జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం ) జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడిందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు బిజెపి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు, ఉపాధి హామీ పథకానికి 200కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు, రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పోరేట్ ల సంపద లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్తు ను ప్రమాదంలో పడేస్తుందన్నారు. పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బిజెపి ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూఫిబ్రవరి 15న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఇంజనీర్ కళాశాల దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు నెమ్మది వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, మట్టిపల్లి సైదులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మి, వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న, మేకన పోయిన శేఖర్,ఎం. రాంబాబు, పోలే బోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్లకు ఆరోగ్యశ్రీ వర్తింప చేయాలి

- **ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్**
- **డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాని సీతారాం**

**మరిపెడ, విశాలభారతి:** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ ఉద్యోగులకు ఆరోగ్యశ్రీలో వర్తింపజేసి 10 లక్షల రూపాయలు కేటాయించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాని సీతారాం అన్నారు. బుధవారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయం లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ నూతన ముఖ్యమంత్రి గా వచ్చిన శ్రీ ఏ రేవంత్ రెడ్డిని మాసంఘము ఆధ్వర్యంలో కలసి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వారికి వినతిపత్రం లోసమర్పించినట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు కేవలం రెండు లక్షల రూపాయలు మాత్రమే పరిమితంగా హెల్త్ కార్డులు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు 10 లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ కార్డులు వర్తింప చేశారని, ప్రజలలో భాగస్వామ్యా అయిన మాకు కూడా 10 లక్షల రూపాయలను కేటాయించాలని కోరినట్లు వివరించారు. పరిపాలన వ్యవస్థ మారడంతో కొత్త ప్రభుత్వమైన మాకు నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి జి వీరయ్య, గౌరవ అధ్యక్షులు వై రామ్మూర్తి, అధ్యక్షులు గాదే అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటింగ్ మిషన్ల మొదటి లెవెల్ చెకింగ్

**జిల్ల అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక**

**సూర్యాపేట, విశాలభారతి:** సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని ఇవీఎం గోడౌన్ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాల మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి అయిందని, గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించబడుతుందని ఆదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ యూనిట్లు 2803, కంట్రోల్ యూనిట్లు 1742, వివి పాట్లు 1848, మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ బుధవారానికి ముగిసింది అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజలను సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్ధతిన మాక్ పోల్ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఆదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వెంట ఎన్నికల సూపర్డెంట్ శ్రీనివాస రాజు, డిటి వేణు సిబ్బంది పాల్గొన్నారు.



# వీడ్కోలు సన్మాన కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎస్,భాస్కర్ రెడ్డి గారు దేవరకొండకి బదిలీపై వెళుతున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గారిని సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. కమిషనర్ చేసినటువంటి సేవలను కొనియాడారు. వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. కఠినంగా ఉన్నాగాని అతను చేసే పనిలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ అధికారులుపాల్గొన్నారు



# షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ ఎలక్ట్రికల్ మరియు హార్డ్వేర్ షాపును మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభోత్సవం చేశారు చైర్మన్ రాజు మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగం గురించి వేచి చూడకుండా తమ సొంతంగా ఉపాధి పొంది తమతో పాటు మరో పదిమంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మరియు చౌటుప్పల్ మున్సిపాలిటీ చెందుతుందని మున్సిపాలిటీలో ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకోవాలని బాలాజీ ఎలక్ట్రికల్ యజమాని భాగ్యరాజ్ పాటిల్ నీ అభినందించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుల్తాన్ రాజ్ బాబా షరీఫ్ ఆలే నాగరాజ్ బండమీ మల్లేశం ఒగ్గు వెంకటయ్య గారు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్

vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com



# పేదలకు జగన్ సర్కార్ గుడ్‌న్యూస్

- నవ రత్నాలు, పేదలందరికి ఇళ్లపై అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు
- రిజిస్ట్రేషన్ చేయడం వల్ల రుణాలు తీసుకోవచ్చు
- 30 లక్షల మందికిపైగా పేదలకు ఇల్లు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు సంబంధించి మరో క్లారిటీ వచ్చింది. ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయించడం వల్ల బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణం తెచ్చుకునే అవకాశం లబ్ధిదారులకు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. డేటా బేస్‌లోనూ వివరాలన్నీ పదిలంగా ఉంటాయని.. రిజిస్ట్రేషన్ చేయించడం వల్ల ఎప్పుడు కావాలంటే అప్పుడు సర్టిఫైడ్ కాపీ పొందే వీలుంటుంది అన్నారు. ఫోర్జరీకి, ట్యాంపర్ చేస్తారని భయం ఉండదు అన్నారు. విక్రయించే సమయంలో ఈ డాక్యుమెంట్ ఒకటి ఉంటే సరిపోతుంది అంటున్నారు. ఓ వర్గం మీడియా చేస్తున్న ప్రచారంలో నిజం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. పట్టాల రిజిస్ట్రేషన్ల పేరిట మోసం చేస్తున్నారనడం సరికాదని.. లబ్ధిదారులు వారి ప్లాట్ ఎక్కడ ఉందో గుర్తించ లేని స్థితిలో ఉన్నాయి అన్నది పూర్తిగా అవాస్తవం అని తెలిపారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇంటి స్థలంతో పాటు, ఇల్లు కూడా కట్టించి ఇస్తామని హామీ ఇచ్చింది వైఎస్ జగన్ ప్రభుత్వం. ఇచ్చిన మాట కంటే మిన్నగా 31 లక్షల 19 వేల మంది నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి అందులో 22 లక్షల ఇళ్లు మంజూరు చేసింది అన్నారు. ఇళ్ల నిర్మాణం కూడా వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. ప్రస్తుతం చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ వల్ల లబ్ధిదారులకు ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ చేయడం వల్ల బ్యాంకుల్లో తక్కువ వడ్డీకి రుణం తెచ్చుకునే సౌలభ్యం లబ్ధిదారుకు వస్తుందన్నారు. ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేస్తుంది కాబట్టి బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయన్నారు. డాక్యుమెంట్ రిజిస్టర్ అయి ఉంటుంది కాబట్టి డేటాబేస్‌లో ఈ వివరాలన్నీ పదిలంగా భద్రపరచబడి ఉంటాయన్నారు. ఎప్పుడంటే అప్పుడు సర్టిఫైడ్ కాపీ పొందే వీలుంటుందని.. ఫోర్జరీ చేస్తారనిగానీ, ట్యాంపర్ చేస్తారనిగానీ భయం లేదన్నారు. అమ్మే సమయంలో ఈ డాక్యుమెంట్ ఒకటే ఉంటే సరిపోతుందన్నారు. ఎలాంటి లింక్ డాక్యుమెంట్లు అవసరం లేదని.. నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

# రాజ్యసభ ఎన్నికల్లో పోటీపై చంద్రబాబు క్లారిటీ


- వైసీపీ నుంచి ముఖ్యనేతలు టచ్‌లో ఉన్నారన్న చంద్రబాబు
- ఉండవల్లిలోని నివాసంలో పార్టీ ముఖ్యులతో భేటీ



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా.. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మాదిరిగా వ్యూహాత్మకంగా వైసీపీని దెబ్బ కొడుతుందా.. వైసీపీలో అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలు చంద్రబాబు వైపు వస్తారా.. ఇటీవలి కాలంలో ఏపీ రాజకీయాల్లో ఎక్కువ చర్చకు వచ్చిన అంశాలివి. కానీ వీటన్నింటికీ టీడీపీ అధినేత చంద్రబాబు ఫుల్ స్టాప్ పెట్టేసినట్లు తెలిసింది. రాజ్యసభ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీపై చంద్రబాబు క్లారిటీ ఇచ్చేసినట్లు సమాచారం. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం పలువురు పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కంభంపాటి రామ్మోహన్, గొట్టిపాటి రవి కుమార్‌లతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ భేటీలోనే రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీపై అధినేత క్లారిటీ ఇచ్చేశారని సమాచారం. ఈ రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీచేయడం లేదని చంద్రబాబు తెలియజేసినట్లు తెలిసింది. చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ఈ రాజ్యసభ ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉండనుంది. ఇదే సమయంలో మూడు స్థానాలు వైసీపీ ఖాతాలోకి వెళ్లనున్నాయి. టీడీపీ రాజ్యసభ ఎన్నికలకు దూరమైతే.. సైకిల్ పార్టీ ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ఆ పార్టీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది. 1983లో తొలిసారిగా టీడీపీ అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ రాజ్యసభలో సైకిల్ పార్టీకి ప్రాతినిధ్యం ఉంది. కానీ 2019 శాసనసభ ఎన్నికల్లో టీడీపీ కేవలం 23 స్థానాలకే పరిమితమైంది. ప్రస్తుతం టీడీపీకి రాజ్యసభలో కనకమేడల రవీంద్ర కుమార్ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన పదవీకాలం ఏప్రిల్ రెండుతో ముగియనుంది. రాజ్యసభ ఎన్నికలకు టీడీపీ దూరమైతే.. ఇక ఆ పార్టీకి రాజ్యసభలో ఒక్క ఎంపీ కూడా ఉండరు.

# జనసేన గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టులో విచారణ

- జనసేనకు గ్లాస్ గుర్తు రద్దు చేయాలని పిటిషన్
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అభ్యంతరం
- గ్లాసు గుర్తు కోసం తొలుత దరఖాస్తు చేశామని వెల్లడి




ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: జనసేన పార్టీకి కేటాయించిన గాజు గ్లాసు గుర్తును రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును ఈసీఐ ఇవ్వడంపై రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫ్రీ సింబల్‌గా ఉన్న గాజు గ్లాసు గుర్తు కోసం తొలుత తాను దరఖాస్తు చేశానని.. అయితే ఎన్నికల సంఘం జనసేనకు కేటాయించదని పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం, జనసేన కుమ్మక్కై ఆ గుర్తును తనకు రాకుండా చేశాయని ఆ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిటిషన్‌లో ఆరోపించారు. అందువల్ల జనసేనకు కేటాయించిన గాజు గ్లాసును రద్దు చేయాలని ఆయన హైకోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. అభ్యంతరాలను కౌంటర్ రూపంలో దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 19కు వాయిదా వేసింది.

కాగా జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తును కేటాయించింది. ఈ మేరకు ఉత్తర్వులను ఈ మెయిల్ ద్వారా జనసేన కార్యాలయానికి పంపింది. దీంతో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ఏపీలో గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు తెలంగాణలో జరిగిన ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేశారు. అయితే ఆ తర్వాత గాజు గ్లాసు గుర్తును ఫ్రీ సిబంల్‌గా ప్రకటించడం, ఇటీవల జనసేనకు కేటాయించడంతో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

అయితే గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై ఇప్పటికే ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. జనసేన పార్టీ తొలుత దరఖాస్తు చేసిందని.. ఆ తర్వాతనే రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ దరఖాస్తు చేసిందని పేర్కొంది. తొలుత దరఖాస్తు చేసినందువల్ల జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## వాలంటీర్ల వినియోగంపై ఈసీ కీలక ఆదేశాలు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లకు ఎన్నికల విధులు ఇవ్వొద్దని లేఖ
- సచివాలయ సిబ్బంది పాత్రపైనా సీఈవోకు కీలక సూచనలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో వాలంటీర్లకు విధుల అప్పగింతకు సంబంధించి కీలక సూచనలు చేసింది. వాలంటీర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల విధులు అప్పగించవద్దని ఈసీ స్పష్టం చేసింది. వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవడానికి అనుమతి ఇవ్వవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏపీ సీఈవోకు లేఖరాసింది. ఇదే సమయంలో ఎన్నికల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పాత్రపైనా ఈసీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల విధుల్లోకి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని తీసుకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని సీఈవోకు ఎన్నికల సంఘం లేఖలో స్పష్టం చేసింది. ప్రతీ పోలింగ్ బూత్‌లో రెగ్యులర్ సచివాలయ సిబ్బందిని ఉపయోగించుకోవచ్చని ఈసీ సూచించింది. అయితే ఓటర్ల వేలుకు ఇంకుపూసే విధులు వంటివి మాత్రమే అప్పగించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అంతకంటే ముఖ్యమైన పనులేవీ వారికి అప్పగించవద్దంటూ ఏపీ సీఈవోకు లేఖలో సూచించింది. అలాగే బీఎల్‌వోలుగా పనిచేసిన సిబ్బందిని పోలింగ్ విధుల్లోకి తీసుకోవద్దని.. వారికి పోలింగ్ రోజు ఇతర పనులు అప్పగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పేర్కొంది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది లేదంటూ జిల్లా కలెక్టర్లకు, అధికారులకు సీఈవో తెలియజేశారు. అయితే ముఖ్యమైన విధులేవీ అప్పగించవద్దని స్పష్టం చేశారు. అలాగే వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని స్పష్టం చేశారు. మరోవైపు గతంలో ఉపఎన్నికల వంటి సమయాల్లోనూ ఈసీ వాలంటీర్లను దూరంగా ఉంచుతూ వచ్చింది. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం తీసుకునే వాలంటీర్లు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తారంటూ గతంలో ఈసీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ వాలంటీర్లకు విధులు అప్పగించవద్దంటూ ఈసీ.. సీఈవోకు సూచించింది.

# సీఎం జగన్‌కు కొత్త జబ్బు

- ఉమ్మడి విజయనగరం జిల్లాలో టీడీపీ శంఖారావం
- బొబ్బిలి నియోజకవర్గంలో సభ
- వాడీవేడిగా ప్రసంగించిన నారా లోకేశ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** బొబ్బిలి శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వాడీవేడిగా ప్రసంగించారు. ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర.. పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర.. పౌరుషాల పురిటిగడ్డ ఈ బొబ్బిలి అని అభివర్ణించారు. శ్రీ పైడితల్లి అమ్మవారున్న పుణ్యభూమి ఈ ఉమ్మడి విజయనగరం జిల్లా. మన్యంపులి అల్లూరి సీతారామరాజు నడిచిన నేల ఈ విజయనగరం జిల్లా అని కొనియాడారు. ఇంతటి పవిత్ర భూమిపై, చరిత్ర ఉన్న గడ్డపై నిలబడి మీ ముందు మాట్లాడటం నా అదృష్టం అని నారా లోకేశ్ తెలిపారు. తాడేపల్లి కొంపలో మియావ్ అనే పిల్లి ఉందని, మనమంతా గట్టిగా పోరాడితే మియావ్ అనే పిల్లి అక్కడి నుండి పారిపోతుందని ఎద్దేవా చేశారు.

జగన్ కు ఒక కొత్త జబ్బు వచ్చింది. అందుకే ఎప్పుడన్నా ఈ మధ్య బయటకు వచ్చాడా? జగన్ కు లూజ్ మోషన్స్ పట్టుకున్నాయి. తాడేపల్లి మున్సిపల్ అధికారులను అడిగా... ఎందుకు జగన్ బయటకు రావడం లేదు అని. ఈ ప్రభుత్వం సరఫరా చేసే నీరు తాగి లూజ్ మోషన్స్ వచ్చాయని వారు చెబుతున్నారు. ఈ ప్రభుత్వానిది చెత్త పాలన. గుంటూరులో ప్రభుత్వం సరఫరా చేసే నీళ్లు తాగి ఎంతో మంది అనారోగ్యం పాలయ్యారు. డయేరియా వల్ల ఇద్దరు చనిపోయారు. వందలమంది ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్య శాఖ మంత్రి రజనీని అడుగుతున్నా. అమ్మా రజనీ.. నాడు మహానాడులో చంద్రబాబు నాటిన తులసి మొక్కనని చెప్పుకున్నావ్.. మరి వైసీపీలో చేరాక జగన్ నాటిన గంజాయి మొక్కగా ఎలా మారారమ్మా? సీఎం జగన్ ఇప్పుడు పవన్ లాగా సినిమాల్లో పోటీ పడాలనుకుంటున్నారు. అందుకే సినిమాల పిచ్చి ఎక్కువైంది. యాత్ర2 అని సినిమా తీశారు. ప్రజలు పడుతున్న కష్టాలు నేరుగా చూశాం. అందుకే చంద్రబాబు, పవన్ కలిసి సూపర్6 ప్రకటించారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. ఉద్యోగం వచ్చేదాకా రూ.3 వేలు భృతి ఇస్తాం. స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తాం. 1859 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తాం. ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. రైతుకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తాం. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే హక్కు కల్పిస్తాం. మూడు రాజధానులు అన్నాడు... ఒక్క ఇటుకన్నా ఉత్తరాంధ్రలో వేశాడా..? ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం ఈ జగన్. బొబ్బిలి నియోజకవర్గంలో సుజయ కృష్ణ రంగారావు మంత్రిగా ఉన్నప్పుడు అద్భుతంగా అభివృద్ధి చేశారు. రోడ్లు, బ్రిడ్జిలు, ఇళ్లు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేశారు. కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే గురించి మాట్లాడే పరిస్థితి లేదు. పక్క నియోజకవర్గాల్లో కనీసం ఇంకు పెన్ను ఉన్న ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ ఈ నియోజకవర్గంలో పెన్నుకు ఇంకును మరొకరు పోసే పరిస్థితి. మన జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి తీసుకురావాల్సిన అవసరం ఉంది. నా ముద్దుల మావయ్య, మీ అందరి బాలయ్య హైదరాబాద్ లో క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. నా భార్య బ్రాహ్మణి కూడా చెప్తోంది. హైదరాబాద్ కు ఏపీ నుండి క్యాన్సర్ పేషెంట్లు వస్తున్నారని చెప్పింది. ఎన్జీవో లేదా ప్రభుత్వం తరపున క్యాన్సర్ ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటు చేస్తాం. చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు పవన్ కల్యాణ్ నాకు ఫోన్ చేశారు. ఒక అన్నగా అండగా ఉంటానని చెప్పారు. నాడు పవన్ ఏపీకి రావాలనుకుంటే విమానానికి అనుమతి రాకుండా చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే రాకుండా అడ్డుకున్నారు. ఆనాడు పవన్ ఒక్కటే నిర్ణయించుకున్నారు ఈ సైకోను తరిమికొట్టాలని సంకల్పించారు.



# జగన్ ప్రభుత్వానికి మావోల హెచ్చరిక..!

- రెండు పేజీల లేఖను విడుదల చేసిన మావోయిస్టులు
- విశాఖ, అనకాపల్లి, అల్లూరిజిల్లా డివిజన్ మావోయిస్టు కార్యదర్శి అరుణ పేరుతో లేఖ
- విద్యార్థుల మరణాలకు కారణం ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రభుత్వాన్ని మావోయిస్టులు హెచ్చరిస్తూ రెండు పేజీల లేఖను విడుదల చేశారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరిజిల్లా డివిజన్ మావోయిస్టు కార్యదర్శి అరుణ పేరుతో ఈ లేఖ ఉంది. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మరణాలకు కారణం ప్రభుత్వ నిర్లక్షమేనని ఈ లేఖలో తెలిపారు. విద్యార్థుల మరణాలకు బాధ్యత వహిస్తూ రంపచోడవరం ఐటీడీఏ పీఓ సూరజ్ గనోరేను, పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క నెలలోనే వివిధ ఆశ్రమ పాఠశాలలో పది, పన్నెండేళ్ల వరుసగా నలుగురు చిన్నారులు మరణించారని.. గత ఆరు నెలల్లో ఈ మరణాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయని వార్నింగ్ ఇచ్చారు. గిరిజన విద్యాశాఖ డీడీ కొండలరావులు హాస్టళ్ల నుంచి పిల్లలు చెప్పకుండా వెళ్లిపోతున్నారనీ, తల్లితండ్రులు నిరక్ష్యరాసులు కావడంతో, నాటువైద్యం అందించడం వల్లే పిల్లలు మరణిస్తున్నారనీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని చెప్పారు. చిన్నారులను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన, వివిధ ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళనలు, రిలే నిరాహారదీక్షలు ఇవేవీ వీరికి చీమ కుట్టినట్టుగా కూడా లేదంటే ఆదివాసీ పిల్లల ప్రాణాల పట్ల వీరికెంత నిర్లక్ష్యం ఉందో అర్థం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'భేటీ బచావో, భేటీ పడావో' అంటూ విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు, సంస్కరణలు ప్రవేశ పెడుతున్నామని ఊదరగొట్టడమే.. కానీ అచరణలోకి తీసుకురాలేకపోతున్నారని మండిపడ్డారు. హాస్టళ్లలో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడం లేదని.. ఏపీ ప్రభుత్వం ప్రకటించిన మెనూను అధికారులు పాటించడం లేదన్నారు. పౌష్టికాహార లోపం వల్ల పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కువగా రక్తహీనతతో చనిపోతున్నారని తెలిపారు. అనారోగ్యాలకు గురైతే కనీస వైద్యం కూడా అందించకుండా అత్యంత బాధ్యతారాహిత్యంగా ఆ పిల్లలను తమ గ్రామాలకు పంపించేసి చేతులు దులిపేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఆదివాసీ పిల్లలు కావడంతో వీరి ప్రాణాలకు ఏ మాత్రం విలువ లేదన్నారు. ఈ మరణాలకు కారణం ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనని.. దీనికి ప్రభుత్వం, సంబంధిత ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని మావోలు ఈ లేఖలో హెచ్చరించారు.



## రాష్ట్రంలో మరో కొత్త పార్టీ

- మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త పార్టీ
- లిబరేషన్ కాంగ్రెస్ పేరుతో నూతన పార్టీ
- జన మహా సంకల్ప సభలో ప్రకటన

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రంలో మరో నూతన రాజకీయ పార్టీ అవతరించింది. మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త పార్టీ రూపుదాల్చింది. బుధవారం నాడు అధిక జన మహా సంకల్ప సభ నిర్వహించారు. ఈ సభలో విజయ్ రాజకీయ పార్టీ ప్రకటన చేశారు. 'లిబరేషన్ కాంగ్రెస్' పేరుతో నూతన పార్టీ పెడతున్నట్లు తెలిపారు. విజయ్ కుమార్ పేరు ఏపీలో ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన గతంలో ఏపీ సీఎం జగన్ సర్కారులో కూడా కీలకంగా పనిచేశారు. అయితే విజయ్ పలుమార్లు జగన్‌పై పొగడ్తల వర్షం కురిపించారు. కాగా.. విజయ్ వైసీపీలో చేరడం లాంఛనమేనని అనుకుంటున్న సమయంలో అనుహ్యంగా ఆయన కొత్త పార్టీని తెరమీదకు తీసుకొచ్చారు. ఆయనను వైసీపీ తరఫున ఎంపీ బరిలోకి దింపాలని కూడా ఓ సందర్భంలో అనుకున్నారు. కానీ ఏమైందో ఆయన కొత్త పార్టీని పెట్టి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే వైసీపీ హైకమాండ్ ఆయన వెనుకలా ఉండి పార్టీ పెట్టించినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో ఓట్లు చీల్చేందుకు విజయ్ కుమార్‌తో ఈ ప్రకటన చేయించినట్లుగా ఉందని ప్రచారాలు ఊపందుకున్నాయి. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ వర్గం ఓట్లను చీల్చడానికి ఈ ప్రయత్నాలని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం చర్చించుకుంటున్నారు.

# హెలికాప్టర్ లేకుంటే పవన్ భీమవరం వెళ్లలేడా..?

- టీడీపీ అధినేత చంద్రబాబుపై కొడాలి పంచులు
- ముందు వదినమ్మ, వెనుక చెల్లెమ్మ అంటూ సెటైర్లు
- పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటనపైన విమర్శలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ వదినమ్మ, కాంగ్రెస్ చెల్లెమ్మతో కలిసి చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఉత్తపుత్రుడు, దత్త పుత్రుణ్ని వెంటేసుకుని తిరుగుతున్న చంద్రబాబును కట్టగట్టి బంగాళాఖాతంలో పడేయాలని అన్నారు. ఒంటరిగా జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేక.. అందరినీ కలుపుకుంటున్నారని కొడాలి నాని సెటైర్లు వేశారు. ఎంతమంది కలిసి వచ్చినా.. జగన్‌ను ఓడించడం అయ్యే పనికాదని అన్నారు. బీజేపీ నుంచి వదిన పురందేశ్వరి, కాంగ్రెస్ నుంచి షర్మిల, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ చాలక.. చంద్రబాబు ఢిల్లీకి కూడా వెళ్లారంటూ కొడాలి నాని విమర్శించారు. ఢిల్లీ పర్యటనలో బీజేపీ, జనసేనకు 150 సీట్లు కావాలని అమిత్ షా చెప్పి ఉంటారన్న కొడాలి నాని.. అందుకే చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా హైదరాబాద్‌లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఆఫర్‌కు ఏమీ చేయలేక ముందు నొయ్యి, వెనుక గొయ్యిలో చంద్రబాబు పరిస్థితి తయారైందంటూ సెటైర్లు వేశారు. ఇదే క్రమంలో గోదావరి జిల్లాల పర్యటనలను పవన్ కళ్యాణ్ వాయిదా వేసుకోవటంపైనా కొడాలి నాని తన స్టైయిల్‌లో పంచులు వేశారు. భీమవరం వెళ్లాలని అనుకుంటే హెలికాప్టరే కావాలా అంటూ ప్రశ్నించారు. హెలికాప్టర్ లేకుండా భీమవరం వెళ్లకూడదా అంటూ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన కోసం కాలేజీలో హెలిపాడ్ పర్మిషన్ అడిగారని.. అయితే ఇళ్ల మధ్యలో ల్యాండింగ్‌కు అధికారులు ఒప్పుకోలేదంటూ కొడాలి నాని చెప్పుకొచ్చారు. అయితే భీమవరం పర్యటనను పవన్ వాయిదా వేసుకోవటానికి వేరే కారణం ఉందని కొడాలి అన్నారు. జనంలోకి వెళ్తే ఎన్నిసీట్లలో జనసేన పోటీచేస్తోందని అడుగుతారనే భయంతోనే పవన్ తన పర్యటనను వాయిదా వేసుకున్నాడంటూ ఎద్దేవా చేశారు. మొత్తంగా ఏపీ ఎన్నికలకు మరో ఒకటిన్నర నెలమాత్రమే ఉన్న సమయంలో.. లీడర్ల మధ్య మాటల మంటలు, పంచుల ఫైటింగ్‌లు షురూ అయ్యాయి

# చి రంజీవి అడ్డుపడకుంటే సీఎం అయ్యేవాడ్ని..!

- బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు
- మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయడానికి కేసీఆర్ ఒప్పుకున్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రాష్ట్ర విభజన సమయం నాటి పరిస్థితులను గుర్తు చేసుకున్న బొత్స సత్యనారాయణ.. అప్పట్లో జరిగిన అనేక సంగతులను బయటపెట్టారు. వీటి అన్నింటిమీద పుస్తకం రాసే ఆలోచనలో ఉన్నట్లు బొత్స సత్యనారాయణ చెప్పారు. పదేళ్ల కిందట ఉద్యమం సమయంలో హైదరాబాద్‌ను యూటీ చేసేందుకు అప్పటి టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒక దశలో ఒప్పుకున్నారంటూ బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఉమ్మడి ఏపీ ఆఖరి సీఎంగా పని చేసేందుకు తనకే అవకాశం వచ్చిందనీ.. కానీ మెగా స్టార్ చిరంజీవి అడ్డుపడ్డారంటూ బాంబు పేల్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పనిచేశారు. అయితే కిరణ్ కుమార్ రెడ్డి కంటే ముందు తన పేరు పరిశీలనలోకి వచ్చిందనీ.. కానీ చిరంజీవి అడ్డుకున్నారని బొత్స సత్యనారాయణ చెప్పారు. తాను లేదా తన కుటుంబసభ్యులు మాత్రమే ముఖ్యమంత్రి కావాలనే ఆలోచన అప్పట్లో చిరంజీవికి ఉండేదని అన్నారు. అయితే కాంగ్రెస్‌లో చేరకపోయి ఉంటే చిరంజీవి సీఎం అయ్యేవారన్న బొత్స సత్యనారాయణ.. తానే చిరంజీవికి కండువా కప్పి పార్టీలోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేసుకున్నారు. ఒకవేళ తాను ముఖ్యమంత్రి అయ్యింటే.. తన సామాజిక వర్గం కోరిక నెరవేరేదనీ.. కానీ అది సాధ్యపడలేదని చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో జరిగిన పరిస్థితుల మీద ఓ పుస్తకం తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. బొత్స వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన రాసే పుస్తకంలో మరిన్ని సంచలన విషయాలు ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు బుధవారం వైవీ సుబ్బారెడ్డి చేసిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ వ్యాఖ్యలు మరువకముందే బొత్స చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

- సభ నుంచి ఎమ్మెల్యేలు వాకౌట్
- సీఎం అనుచిత వ్యాఖ్యలపై ఆందోళన
- సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని ధర్నా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** డగా వారిని పోలీసులు, మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సభ జరుగుతున్న ప్పుడు మీడియా పాయింట్ వద్దకు అనుమతి లేదని పోలీసులు చెప్పగా, ఉత్తర్వులు చూపాలని ఎమ్మెల్యే లు డిమాండ్ చేశారు. సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని, మీడియా పాయింట్ వద్ద కూడా అవకాశం లేదా..? అని ప్రశ్నించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అక్కడే బైఠాయించారు. ఈ నిరసనలో హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు

- 19న విచారణకు రావాలని ఆదేశం
- వరుసగా ఐదుసార్లు విచారణకు సీఎం డుమ్మా
- 17న కోర్టులో హాజరుకావాలంటూ ఆదేశాలు
- విచారణకు ముందే మరోసారి సమన్లు



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ మద్యం కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఫిబ్రవరి 19న విచారణకు హాజరు కావాలని సమన్లలో పేర్కొంది. కేజ్రీవాల్‌కు ఇప్పటికే ఐదు సార్లు ఈడీ సమన్లు జారీ చేసినా ఆయన విచారణకు హాజరుకాలేదు. దీంతో తమ ఎదుట హాజరు కావాలని దర్యాప్తు సంస్థ ఆరోసారి బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అంతకు ముందు ఫిబ్రవరి 2న ఈడీ విచారణకు రావాలని ఐదోసారి సమన్లు జారీ చేసింది. అయితే ఈడీ జారీ చేసిన సమన్లు చట్టవిరుద్ధంగా ఉన్నాయని చెప్పి విచారణకు గైర్హాజరయ్యారు. సమన్లు జారీ చేసిన ప్రతిసారీ కేజ్రీవాల్ విచారణకు స్పందించటం లేదని ఈడీ ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు కేజీవాల్ను ఫిబ్రవరి 17న కోర్టు ముందు హాజరు కావాలని చెప్పింది. ఈ విచారణ జరగకముందే ఆరోసారి సమన్లు జారీ చేసింది ఈడీ. మద్యం కుంభకోణం కేసులో సీబీఐ అధికారులు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవిద్ కేజ్రీవాల్ను ఇప్పటికే విచారించారు. 2023 ఏప్రిల్‌లో 9 గంటల పాటు ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఈడీ నమోదు చేసిన కేసులో ఆయనకు ఐదుసార్లు సమన్లు జారీ చేశారు. గతేడాది నవంబరు 2, డిసెంబరు 21, ఈ ఏడాది జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2న విచారణకు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేసింది. కానీ ఈ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను పిలుస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అరెస్టయ్యారు. ఇటీవలే మనీలాండరింగ్ కేసులో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సన్నిహితులపై ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ దాడులు చేసింది. కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్ సహా ఆప్తో సంబంధం ఉన్న పలువురి ఇళ్లలో ఈడీ సోదాలు జరిపింది.

మేడ్చల్ జిల్లా

# డీపీఆర్వోగా అరుంధతి

**విశాల భారతి, మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన అరుంధతి. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రో ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.వీరు గతంలో హైదరాబాద్ జిల్లాలో అదనపు పౌర సరఫరా అధికారిగా విధులు నిర్వహించారు.

# రాజ గోపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు పట్టిన చీడ పురుగు

- మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలి
- కాళేశ్వరం విషయంలో గోరంతను కొండంత చేయొద్దు
- ఆ జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు
- అసెంబ్లీలో రేవంత్ భాషను ఖండిస్తున్నాం
- రాజగోపాల్ రెడ్డిలా సీఎం మాట్లాడటం సరికాదు
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీకి పట్టిన చీడ పురుగు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నాశనం చేసిందే రాజగోపాల్ రెడ్డి అన్నారు. అలాగే సీఎం రేవంత్ రేవంత్‌రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్‌గా మాట్లాడటం వేరు సీఎం హోదాలో మాట్లాడటం వేరన్నారు. రాజగోపాల్ రెడ్డిలా సీఎం మాట్లాడటం సరికాదన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి భాష అభ్యంతరకరంగా ఉందని ఆక్షేపించారు. కాగా, అసెంబ్లీ నర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.
కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించుకున్నాం. నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. మేడిగడ్డ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే రిపేరు చేయాలన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మరమ్మతులు చేసుకోవాలేగానే ప్రాజెక్టే సరి కాదన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న అనుచిత భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని కడియం శ్రీహరి పేర్కొన్నారు. మీడియా పాయింట్‌కు వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడంతో వారు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. చెప్పలేని భాషలో రేవంత్ మాట్లాడుతున్నారు. అవి అసెంబ్లీ రికార్డులకు వెళ్తున్నాయి. రికార్డుల నుంచి తొలగించాలని మేము కోరుదామంటే మాకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వడం లేదు. సీఎం భాషకు ధీటుగా బదులు ఇవ్వగలం.. కానీ పార్లమెంటరీ సంప్రదాయాల మీద మాకు గౌరవం ఉందన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై సీఎం దిగజారి మాట్లాడుతున్నారు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడతామంటే ఆవకాశం ఇవ్వలేదు. బయట మీడియాతో మాట్లాడతామంటే నిబంధనల పేరిట అడ్డుకుంటున్నారు. కంచెలు తొలగిస్తామని ఇదేమి కంచెల పాలనా ? అని కడియం శ్రీహరి ప్రశ్నించారు.



# స్వాములకు అన్నదానం

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయంలో అన్నప్రసాదం కార్యక్రమము బొబ్బిళ్ళ మురళి దంపతులు శివాలయంలో ఘనంగా పూజలు చేశారు అనంతరం శివ స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. తదనంతరంవారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్ప వరముగా భావిస్తామన్నారు.



వనస్థలిపురం కొత్త ఏసీపీగా నియమితులై బాధ్యతలు చేపట్టిన పి. కాశీరెడ్డిని.. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. – విశాల భారతి, స్టేట్‌బ్యూరో



# హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సాయం

**నల్గొండ, విశాల భారతి:** నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ మంగళవారం మర్రిగూడ బైపాస్ వద్ద బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు యాక్సిడెంట్‌లో చనిపోయిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి ఆర్అండ్‌బీ , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అన్నెపర్తిలోని మెరుగు నవ కిషోర్ డెడ్‌బాడీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, నల్గొండ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ భార్యే నీ ఓటమి కోరుకుంది

- నేను గెలవాలని నా భార్య ప్రచారం చేసింది
- ఇది నీ చరిత్ర.. నా చరిత్ర
- నా భార్యాబిడ్డలు నా గెలుపు కోసం పని చేశారు
- పొన్నంకు దమ్ముంటే సొంత నియోజకవర్గంలో పోటీ చేసి గెలవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** 2018లో నీ భార్య నువ్వు ఓడిపోవాలని కోరుకుంటే... 2023లో నా భార్య, బిడ్డా నా గెలుపును కోరుకుందని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి... మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీ చరిత్ర.. నా చరిత్ర రెండు నిమిషాల్లో చెబుతానంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ మీద, మాజీ మంత్రి కడియం శ్రీహరి మీద సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకర పదజాలం వాడారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు మాట్లాడిన తర్వాత అసెంబ్లీలో తమకు అవకాశమివ్వలేదన్నారు. మీడియా పాయింట్ వద్ద కూడా తమను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తన బిడ్డ, భార్య ప్రచారం చేస్తే గెలిచానని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారని... అవును... తాను గెలవాలని తన భార్యాబిడ్డలు కచ్చితంగా ప్రచారం చేశారన్నారు. కానీ తన చరిత్ర పొన్నం ప్రభాకర్ వంటిది కాదన్నారు. 2018లో కరీంనగర్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పోటీ చేసినప్పుడు... ఆయన ఓడిపోవాలని ఆయన భార్య ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నం చేసింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు.
నా వైపు వేలు చూపించే ముందు నీ వైపు నాలుగు వేళ్లు చూపిస్తాయని గుర్తుంచుకోవాలని సూచించారు. పొన్నం ప్రభాకర్ పదేపదే తన గురించి మాట్లాడుతున్నారని... కానీ నీ చరిత్ర, నా చరిత్ర రెండు నిమిషాల్లో చెబుతానని వ్యాఖ్యానించారు. నీలా నక్కలా కొట్లాడి తాను గెలవలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సింహంలా గర్జించి హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశానన్నారు. ఈటల రాజేందర్‌ను ఓడించింది ఎవరు? అంటే కౌశిక్ రెడ్డి అనేలా చేశానన్నారు. కానీ నీలా నక్కలా... హుస్నాబాద్‌లో ప్రవీణ్ రెడ్డి పోటీ చేసేందుకు సిద్ధమైన తర్వాత ఆయన సీటును లాక్కొని పోటీ చేసి గెలిచావని పొన్నంపై మండిపడ్డారు. పొన్నంకు దమ్ముంటే తన సొంతూరు కరీంనగర్‌లో నిలబడి గెలవాల్సింది అన్నారు. సొంత నియోజకవర్గంలో గెలవవు కాబట్టి పక్క నియోజకవర్గానికి వచ్చాడని పొన్నంపై విమర్శించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నం కరీంనగర్ నుంచి పోటీ చేస్తే 39వేల ఓట్లు వస్తే, తాను కాంగ్రెస్ నుంచి హుజూరాబాద్ నుంచి పోటీ చేస్తే 62వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఆ తర్వాత 2019 కరీంనగర్ లోక్‌సభలో డిపాజిట్ కోల్పోయావని... నీ సొంత నియోజకవర్గంలో 19వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. నీ ఇల్లు ఉండే నీ సొంత వార్డులో నీకు కేవలం 23 ఓట్లు మాత్రమే పడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు. కానీ తన వార్డులో తనకు 1500 ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. ఇది నీ చరిత్ర.. నా చరిత్ర అన్నారు. 2018లో కరీంనగర్ ప్రజలు, నీ భార్య నువ్వు ఓడిపోవాలని కోరుకున్నారని పొన్నంను ఉద్దేశించి అన్నారు. కానీ తన నియోజకవర్గంలో నా భార్య, హుజూరాబాద్ ప్రజలు తన గెలుపును కోరుకున్నారన్నారు.

# చంద్రబాబు చెప్పినట్లు సీఎం పాలన

- రేవంత్ ద్వారా తెలంగాణ ఆనవాళ్లు చెరిపే ప్రయత్నం
- మాట్లాడుతుంటేనే మైక్ కట్ చేశారు
- కాకతీయుల రాజముద్రను తొలగించడం అవమానించడమే
- పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు



**విశాలభారతి,హైదరాబాద్:** చంద్రబాబు అండ్ కో చెప్పినట్లుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డిని అడ్డం పెట్టుకొని తెలంగాణ ఆనవాళ్లు చెరిపివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సమైక్యాంధ్రభావ వారసుడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ... 39 మంది ఎమ్మెల్యేలు ఉన్న తమకు 30 నిమిషాలు, ఒక సభ్యుడు ఉన్న సీపీఐకి ఒక గంట అసెంబ్లీలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని ఆరోపించారు.
బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 1.6 శాతం ఓట్లు మాత్రమే ఎక్కువగా వచ్చాయన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు తాము నిలదీస్తామన్నారు. ప్రజల కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కంచెలు ఎక్కడ వేశారో... ఎక్కడ తీశారో ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. తాము మాట్లాడుతుంటేనే మైక్ కట్ చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో మా గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము మాట్లాడుతుంటే పదిమంది మంత్రులు అడ్డుతగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందలు, మోసాలు, అవాస్తవాలతో శ్వేతపత్రాలు... కాంగ్రెస్ తీరు అని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రజల సంక్షేమం కోసం పని చేసే పార్టీ అని వ్యాఖ్యానించారు. ఓరుగల్లు ప్రజలను అవమానపరిచేలా కాకతీయుల రాజముద్రను తొలగిస్తామని... సచివాలయ ప్రాంగణంలో రాజీవ్ విగ్రహాన్ని పెడతామని కాంగ్రెస్ చెబుతోందని... ఇది ఆ పార్టీ భావదారిద్రానికి నిదర్శనమన్నారు. ఒక్కసారి కాకతీయుల పాలన గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. కాకతీయుల రాజముద్రను తొలగించడం కూడా చంద్రబాబు ఆదేశాలతోనే జరుగుతోందని ఆరోపించారు. కేసీఆర్‌ను అసభ్యపదజాలంతో దూషించారన్నారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ సభ్యులు మాపై అసభ్య పదజాలం వాడారని మండిపడ్డారు. సీఎం కాంగ్రెస్ సభ్యులను రెచ్చగొడుతున్నారన్నారు.

# మహా వికాస్ అఘాడీతోనే పోటీ

- కాంగ్రెస్లో ఎన్సీపీ విలీనంపై సుప్రియా సూలే
- కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయం
- కొత్త పేరు-కొత్త గుర్తుతో ప్రజల్లోకి



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం ఏ ఇతర రాజకీయ పార్టీలో కూడా విలీనం కాబోదని ఆ పార్టీ లోక్సభ సభ్యురాలు సుప్రియ సూలే తేల్చి చెప్పారు. శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. "మా వర్గం ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాదు. మహా వికాస్ అఘాడీలో పొత్తుతోనే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం" అని సుప్రియ తెలిపారు. కాంగ్రెస్లో ఎన్సీపీ పార్టీ విలీనం కానుందన్న వార్తల నేపథ్యంలో ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు అనిల్ దేశ్ముఖ్, రాజేశ్ తోపే, ఎంపీలు అమోల్ కోల్హే, శ్రీనివాస్ పాటిల్‌తోపాటు తదితరులు హాజరయ్యారు. ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్) కాంగ్రెస్ పార్టీలో విలీనం కానుందన్న వార్తలను అనిల్ దేశ్‌ముఖ్ ఖండించారు. కాంగ్రెస్లో తమ వర్గం విలీనమయ్యే అవకాశం కూడా లేదని చెప్పారు. అ విషయంపై సమావేశంలో ఎలాంటి చర్చ జరగలేదని తెలిపారు. కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. తమ పార్టీ విలీనంపై వస్తున్న వార్తలు తప్పని, కొత్త పేరు కొత్త గుర్తుతో ప్రజల్లోకి వస్తామని మరో నాయకుడు ప్రశాంత్ జగ్తాప్ ప్రకటించారు. ఫిబ్రవరి 24న పుణెలో జరగనున్న ఇండియా కూటమి ర్యాలీపై చర్చలు జరిపామని తెలిపారు. ఇక పార్టీ ఎవరిదనే విషయమై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు గడియారం వారికే కేటాయించింది. ఎన్సీపీ సంస్థాగత నిబంధనలు, నిర్మాణం, శాసనసభ్యుల సంఖ్య తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాన్ని వెలువరించినట్లు ఈసీ తెలిపింది. శరద్ వర్గానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ చంద్ర పవార్ అనే పేరు కేటాయించింది.

# యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- 1,056 పోస్టుల భర్తీకి నేటి నుంచి దరఖాస్తులు
- మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో అవకాశం
- మే 26న ప్రిలిమినరీ, అక్టోబర్ 19న మెయిన్స్ పరీక్ష




**విశాలభారతి,హైదరాబాద్:** ఇండియన్ సివిల్ సర్వీసుల్లో 1,056 పోస్టుల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం నుంచి వచ్చే నెల మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న జరుగనున్నది. దాంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టు భర్తీకి సైతం ప్రత్యేకంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 21 32 సంవత్సరాల మధ్య ఉండాలి. అయితే, రిజర్వేషన్ల ఆధారంగా మినహాయింపు సైతం ఉంటుంది. ఓబీసీ, ఇతర అభ్యర్థులకు రూ.100 చెల్లించాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది.
సివిల్ సర్వీస్ ఎగ్జామ్ రాజేందుకు యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ upsc.gov.in లాగిన్ చేయాలి. హోమ్ పేజీలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2024 లింక్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేలా కొత్త విండో ఓపెన్ అవుతుంది. మొదట రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక అకౌంట్‌లోకి లాగిన్ ఇవ్వాలి. ఆ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌ను నింపి.. ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత పేజీని డౌన్‌లోడ్ చేసుకొని పెట్టుకోవాలి. ఏదైనా అవసరం కోసం హార్డ్ కాపీని తమ వద్ద ఉంచుకోవాలి. అభ్యర్థులు దరఖాస్తును నింపే సమయంలో కొన్ని పత్రాలను జమ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వర్కింగ్‌లో ఉన్న ఈ మేయిల్ ఐడీ, మొబైల్ నంబర్, స్కాన్డ్ ఫొటో, సతకం, గుర్తింపు కార్డు, విద్యార్హతలకు సంబంధించి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.



మేడ్చల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా అరుంధతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలెక్టర్ గౌతమ్ పాత్రో ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.వీరు గతంలో హైదరాబాద్ జిల్లాలో అదనపు పౌర సరఫరా అధికారిగా విధులు నిర్వహించారు. - మేడ్చల్ జిల్లా విశాలభారతి

# మతం మైలేజే బిజెపి నైజం

- మతోన్మాదం ఫాసిజం పై పోరాటమే తాండ్ర కుమార్ కి నివాళి
- యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయాల అశోక్ ఓంకార్



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల స్మారక స్తూపం నుండి యంఏ నగర్ వరకు ఎంసిపిఐ యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంతరం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు నిరసనగా జరిగిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా యంసిపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుత దేశంలో మతం మైలేజిని పొందటమే బిజేపి నైజమని అన్నారు. పది సంవత్సరాల మతపాలనాతో దేశాన్ని మతోన్మాద ఫాసిస్టు విధానాలను పెంచిపోసించిదని అన్నారు.ప్రస్తుత రాబోయే ఎన్నికలలో మతం మైలేజీని పొందటానికి అనేక జిత్తులమారి మత ఆర్థిక విధానాలను ప్రజల పైన మోపుతుందని అన్నారు. దేశంలో మైనార్టీ వర్గాలకు ప్రజలకు రక్షణ లేదని అది బిజెపి ప్రభుత్వం ద్వారానే స్పష్టత అయిందని బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ ధర్మాలను రాజ్యాంగ వ్యవస్థను కొల్లగొట్టి ఆ స్థానంలో మనుధర్మ విధానాన్ని బలపరుస్తుందని ఆరోపించారు.ఇప్పటికే ప్రశ్నించే గొంతుల పైన అనేక కాంక్షలు పెడుతూ జైలలో పెట్టిందని అన్నారు. గతంలో సెక్యులర్ పేరుతో పరిపాలన చేసిన కాంగ్రెస్ అవలంబించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థని ప్రస్తుతం మరో కోణంలో బిజెపి పెంచి పోషిస్తుందని ఆరోపించారు. బిజెపి మతం ఫాసిజం పెట్టుబడిదారి ఆర్థిక విధానాలను దేశాన్ని మరింత దిగజార్చే విధానాల అవలంబిస్తున్నాయని,దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని ఆ పోరాటంలో భాగమే రైతులు కార్మికులు సంఘటితంగా చేస్తున్న సమ్మె ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ పిలుపు అని ఉన్నారు. అమలుపరుస్తున్న మిత్రపక్షాలను 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా మెజార్టీ ప్రజలు పనిచేయాలని పిలుపునిచ్చారు. మతం మైలేజీని పొందడానికి ఎత్తులు చిత్తులు వేస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పడమే కామ్రేడ్ తాండ్ర కుమార్ కి ఘనమైన నివాళులని అన్నారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ ఎంసిపిఐ యు పోరాటాలను బలపరుస్తూ అనేక త్యాగాలు చేసి పార్టీలో ఉన్నతమైన బాధ్యతలకు ఎదిగారని ఆ కోణంలో స్వార్థం కాకుండా నిస్వార్ధ లక్ష్యంతో పార్టీకి పనిచేస్తూ అనేకమంది నాయకత్వాన్ని పార్టీకి అందించాలని తెలియజేశారు. ఆయన త్యాగం స్మరించదగినదని గుర్తు చేశారు.నేటితరం వారి ఆశీస్సులు పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మతం ఫాసిజం తదితర అంశాలపై పోరాడాలని అన్నారు. అనంతరం యంసిపిఐ యు పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం మాట్లాడుతూ.. తాండ్ర కుమార్ కబ్జాదారులకు దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడారని వాటి బలంగానే గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో పేదలకు అనేక ఇళ్ల స్థలాలు దక్కాయని అన్నారు. అనంతరం మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాండ్ర



కుమార్ గారి స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను కామ్రేడ్ కాటం నాగభూషణం, చిత్రపటానికి శావణపూడి నాగరాజు పూలదండ వేశారు.
గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఇంకా కేంద్ర కమిటీ సభ్యులు శ్రావణపుడి నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ వసు కుల మట్టయ్య గోని కుమారస్వామి పెద్దారపు రమేష్ మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె మల్లేష్,యస్ కే మాసం టి అనిల్ కుమార్ పి భాగ్యమ్మ తాండ్ర కళావతి పల్లె మురళి కర్రల శ్రీనివాస్ జబ్బర్ నాయక్ కుసుంబా బాబురావు, పోతుగంటి కాశి వస్కుల సైదుక్క వంగల రాగ సుధా, మా సావిత్రి గ్రేటర్ హైదరాబాద్ నాయకులు కర్రదానయ్య,ఇ. దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు ఎన్ గణేష్ డి మధుసూదన్ బి విమల దేవనూరు లక్ష్మి, లక్ష్మణ్ మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు దేవనూరి నరసింహ, గుడా లావణ్య ధారా లక్ష్మి జి శివాని సుల్తానా బేగం భూసాని రవి డి చందర్ ఎన్ నాగభూషణం, కొడిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంలో మాజీ సర్పంచ్ కి ఎదురు దెబ్బ

**పదవి కాలం ముగిసిన తీరని దాహం**

**విశాలభారతి, కొత్తూరు:** అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ విషయంలో రాష్ట్ర అతున్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రశ్నిస్తూ నందిగామ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట రెడ్డి ఈ నెల 6 వ తేదీన మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించి రివ్యూ పిటీషన్ వేయడం జరిగింది. ఈ పిటీషన్ ను సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతీకి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. పదవి కాలం ముగిసిన ఈ గ్రామాల పై తీరని దాహం ఇకపై పంచాయతీ పై విషం చిమ్మే ప్రయత్నాలు మానుకోవాలని హితవుపలికారు.



# బోడుప్పల్ నూతన కమిషనర్ గా రామలింగం

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ నూతన కమీషనర్ గా జి.రామలింగం బుధవారం భాధ్యతలు స్వీకరించారు. రామలింగం జవహర్ నగర్ నుండి బదిలీ పై బోడుప్పల్ వచ్చారు. ప్రస్తుత కమీషనర్ జి. వేణు గోపాల్ రెడ్డి జి. ఎచ్. ఎమ్. సి కి బదిలీ అయ్యారు.నూతన కమిషనర్ గా నియామకం అయిన అక్రమ నిర్మాణాలులపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను కాపాడతారో లేదో వేచి చూద్దామని నేతలు వేడుకొన్నారు.



# సరస్వతి మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆర్మూర్, విశాల భారతి:** వసంత పంచమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి బుధవారం ఆర్మూర్ పట్టణంలోని సరస్వతి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్, మాజీ కౌన్సిలర్ పూల నరసయ్య, జిమ్మీ రవి, రాజు, నల్ల రవీందర్ రెడ్డి ,భూపేందర్ ,నటరాజ్ ,ఎస్కేబబ్లూ పాల్గొన్నారు.



# ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

**ముఖ్య అతిథిగా నాతరి స్వామి**

**బెల్లంపల్లి, విశాల భారతి :** బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం కన్నాల స్వయంభూ శ్రీ రాజ రాజేశ్వర స్వామి బుగ్గ దేవాలయం నందు ధ్వజ స్తంభం దాతలు సుంకూరి రాజేశ్వరి రాజేష్ ప్రత్యక్ష ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు ఆలయ కమిటీ శాలువాతో గౌరవంగా సన్మానించి.. పూజలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కారుకూరి రామ్ చందర్ ,టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వినర్ నాతరీ స్వామి, నియోజక వర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి పాల్గొన్నారు.





# పనులు వేగవంతం చేయాలి..

**కార్పొరేటర్ సుమన్**

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని రాజశేఖర్ కాలని,సాయి భవానినగర్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ పర్యటించి అంతర్గత డ్రైనేజ్ పనులను పర్యవేక్షించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ ఎలి గొండయ్య,నాయకులు గోవిందచారి,వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో విటమిన్ ఎ మందుల పంపిణి




**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద అంగన్వాడీ కేద్రంలో పిల్లలకు, ఆరోగ్యరక్షణ కోసం బుధవారం విటమిన్ ఏ మందువేశారు. పిల్లలకు ఇది ఎంతో ఉపయోగంకరంగా ఆరోగ్య కరంగా ఉంటుందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ దీనిని వేసుకోవాలని.. తల్లిదండ్రులు పిల్లలకు వేయించి వారి ఆరోగ్యం పై శ్రద్ధవహించాలి అని ఏఎన్ఎమ్ విజయ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేద్రం నిర్వాహకురాలు గోలి కరుణజ్యోతి, ఆశ వర్కర్లు, ఆయమ్మ గంగు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తాం


- సెట్విన్ ఇంచార్జ్ వనజ.
- పరీక్షలు రాస్తున్న వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు
- వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ..



**మేడిపల్లి,విశాలభారతి:** ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని సెట్విన్ ఇంచార్జ్ వనజ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు వ్రాయు విధానాన్ని సెట్విన్ ఇంచార్జ్ వనజ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్,ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 250 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోచించాలన్నారు.

# విధ్వంసమైన విద్యరంగాన్ని పునరునిర్మించాలి

గత పదిఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యానికి గురైనది, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అంగట్లో సరుకులాగా మార్చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లేని ప్రైవేటు యూనివర్సిటీలు తీసుకొచ్చి ఉన్నత విద్యను కూడా టిఆర్ఎస్ నాయకులకు వ్యాపారంగా అప్పజెప్పారు. గత పది ఏండ్ల టిఆర్ఎస్ పాలనల్లో ప్రభుత్వ ప్రాథమిక విద్య దుస్థితి ఎలా ఉందో స్వయంగా ముఖ్యమంత్రి మనుమడు హిమన్షు చెప్పకుంటు కన్నీరు పెట్టుకొన్నారు. రేషన్ లైజేషన్ పేరుతో ప్రభుత్వ విద్యా సంస్థలను ఒక్కొక్కటిగా మూసివేశారు ప్రాథమిక విద్యారంగంలో సుమారుగా 4000 పైగా ప్రభుత్వ పాఠశాలలో మూసేశారు. దీనితోపాటు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు విద్యార్థులు తక్కువగా ఉన్నారని కారణంతోనే తొలగించారు. దీనితో పేద సామాన్య వర్గాల విద్యార్థులు విద్యకు ప్రభుత్వ విద్య కు దూరమయ్యారు. గత పాలన మొత్తం ప్రైవేటు, కార్పోరేట్ యాజమాన్యాల కుమ్ము కాసేలా ప్రభుత్వం వ్యవహరించింది. ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురాలేదు. దీనితో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యను వ్యాపారం చేసుకునే లైసెన్సు ప్రభుత్వం అప్పజెప్పింది. దీనితో అడ్మిషన్ల పేరుతో డొనేషన్ల రూపంలో లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు. విద్యార్థి సంఘాలు ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆనాడు ఉద్యమ సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలు తెలంగాణ రాష్ట్రంలో ఉండయని చెప్పిన కేసీఆర్ ఈ పదేళ్ల కాలంలో అన్ని జిల్లాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టుకోవడానికి అనుమతి ఇచ్చిండు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించింది విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఆనాడు ఉద్యమ కేంద్రాలుగా పని చేసిన ఉస్మానియా ,కాకతీయ ,శాతవాహన, నుండి పాలమూరు యూనివర్సిటీ వరకు ఏ ఒక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం గానీ నాన్ టీచింగ్ పోస్ట్ కానీ భర్తీ చేసినటువంటి పాపాన పోలేదు. కనీసం విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం సరిపడా నిధులు కూడా కేటాయించలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగ్గా కేటాయించిన పరిస్థితి లేదు. ప్రభుత్వం ఇచ్చేటువంటి విద్యారంగానికి నిధులు అరకొరగానే ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చే నిధులు కేవలం విద్యా సంస్థల్లో పనిచేసేటువంటి ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికే సరిపోనటువంటి దౌర్భాగ్య పరిస్థితి పదేళ్ల కాలంలో ఎదురయింది. గత ఏడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కాయలు అరు వేల కోట్ల పైన బకాయిలు ఉన్నాయంటే ప్రభుత్వం విద్యారంగం పట్ల ఉన్న ప్రేమను ఒక మాటలో మనకు అర్థం చేసుకోవచ్చు. ఎన్నికలు వచ్చినప్పుడు కొత్త స్కీములు పెట్టే కేసీఆర్ సార్ కి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగానికి నిధులు ఇవ్వడనికి మాత్రం చేతులు రాలేదు. కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టుల కు కమిషన్ల కోసం లక్షల కోట్ల రూపాయల కేటాయించే ప్రభుత్వం. విద్యారంగంలో కమిషన్లు రవానే కాన్సెప్ట్ తో ఆరోకూర నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్న దుస్థితి మనకు కనబడుతుంది. 10 సంవత్సరాల కాలంలో కేవలం ఓట్ల రాజకీయలు తప్ప అభివృద్ధి రాజకీయం కరువైనాయి.విద్య నాణ్యత ప్రమాణాల దేశంలో తెలంగాణ అధోగతిలో ఉంది చదివిన చదువుకు తగిన ఉద్యోగం కల్పించే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదు తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు రాష్ట్రం ఏర్పడితే మన ఉద్యోగాలు మనకు దక్కుతాయని మన ఉద్యోగాలని ఆంధ్ర వాళ్ళు ఎత్తుకు వెళుతున్నారని చెప్పిన కేసీఆర్ వచ్చిన పదేళ్ల కాలంలో ఇచ్చిన ఉద్యోగాల కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం జరిగింది టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్లు జిరాక్స్ సెంటర్లో అమ్ముకునే దుస్థితి కేవలం తెలంగాణ రాష్ట్రంలో కనపడింది.లక్షల రూపాయలు వెచ్చించి ఉద్యోగాల కోసం అమ్మానాన్ వ్యవసాయ భూమి అమ్ముకొని కోచింగ్ తీసుకొని ప్రిపేర్ అయితే తీరా ఎగ్జామ్ లీకేజీలతో తెలంగాణ టీఎస్పీఎస్సీ పూర్తిగా వైపల్యం జరిగిన పరిస్థితి ఏర్పడ్డది. పి.హెచ్డీలు చదువుకున్న విద్యార్థులకు కానిస్టేబుల్, రైల్వే ట్రాక్ మ్యాన్ గ్రూప్ డి లాంటి ఉద్యోగాలు ప్రిపేర్ అయ్యే దుస్థితి తెలంగాణలో ఏర్పడింది దీన్ని బట్టి ప్రభుత్వం ఒకవైపు ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం ప్రైవేటు కొలువుల్లో కూడా స్థానిక స్థానికంగా ఉన్నటువంటి విద్యార్థి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వకపోవడం కొత్త అవకాశాలు పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం అనేది ఈ పదేళ్ల కాలంలోఏర్పడింది.కెసిఆర్ ప్రభుత్వ పాలనలో బాగుపడింది కేవలం తన కుటుంబం మాత్రమే తన కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు ఇచ్చిన కేసీఆర్ తెలంగాణ కోసం కొట్లాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను గాలికి వదిలేసి తన నియంత పరిపాలనతో తెలంగాణలో విద్య ఉపాధి రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు.
అందుకే ఈ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని అనుసరించిన విద్య ఉద్యోగ వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున ప్రజలు అన్ని వర్గాల నుంచి మద్దతు వచ్చింది ఆ మద్దతు రూపంలోనే ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్ కి ఓటు వేసి తమ ఆశలను బ్రతికించుకుందాం అనే ఆలోచనతోని కాంగ్రెస్ ను గెలిపించారు.ఎన్నో ఆలోచనలు హామీలతో ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ మీద తెలంగాణ యువత భరోసాతో ఉన్నారు. కాబట్టి వచ్చిన తెలంగాణలో విద్యార్థులు నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే తెలంగాణ మనకొద్దు అందరికీ విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే తెలంగాణ కావాలి. సామజిక తెలంగాన కావాలి, నియంత పాలన లేని తెలంగాణ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పుడు ఆ అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి.తెలంగాణ సమాజం అంటేనే చైతన్య సమాజం సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల రక్తంతో తడిచిన నేలఇది.కాబట్టి పాలకులు ఇవి ఎప్పుడు గుర్తుపెట్టుకొని నడవాలి.



**యార.ప్రశాంత్ రెడ్డి**
**కాకతీయ యూనివర్సిటీ**



# నివాళులు అర్పించిన సిపిఐ నేతలు

**కురవి, విశాలభారతి:** అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మేక సంజీవరెడ్డి ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుమారులైన ధరణి ప్రభుత్వ కమిటీ సభ్యులు మేక సునీల్, సందీప్ వారి సోదరుడు ప్రముఖ న్యాయవాది మేక సురేష్ రెడ్డి లను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షురాలు పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి నెల్లూరు నాగేశ్వరరావు పరామర్శించారు.



# జ్యూట్ బ్యాగుల తయారీతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి...

- నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మనోహర్ రెడ్డి...
- శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ..



**జగిత్యాల, విశాల భారతి:** జ్యూట్ బ్యాగుల తయారీతో శిక్షణ పొందిన మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లాలోని లక్ష్మీపూర్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపైన శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది స్వశక్తి మహిళలకు సర్టిఫికెట్స్, స్టైఫండ్ చెక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణానికి జూటు బ్యాగులు మేలు చేస్తాయని, అలాగే ప్లాస్టిక్ బ్యాగులను పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయన్నారు. డి ఆర్ డి ఓ సుధీర్ మాట్లాడుతూ ఈ జ్యూట్ బ్యాగులు మంచి నాణ్యమైన బ్యాగులు వీటిని మన స్వశక్తి సంఘాల ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తామని తెలిపారు. అలాగే లీడ్ బ్యాంకు మేనేజర్ పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ అనంతరము యూనిట్ యూనిట్ నెలకొల్పే మహిళలకు మా బ్యాంకు ద్వారా రుణాలను అందించి వారికి పీఎంఈజీపి సబ్సిడీ రుణాలను కూడా వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సుధీర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, వీరితోపాటు డిఆర్డిఏ ఏపీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

**మాలోతు సురేష్ బాబు జాదవ్**

**తొర్రూర్, విశాలభారతి:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నరసింహ నాయక్, నితిన్ నాయక్ అధ్యక్షత వహించగా ఎల్ హెచ్ పి ఎస్ మానుకోట జిల్లా అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు జాదవ్ పాల్గొని మాట్లాడుతూ... బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమయ్యారు. సేవాలాల్ బంజారా ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో బ్రిటిష్ ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది.ఈ క్రమంలోనే బంజారా జాతి సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని అన్నారు. తరతరాలుగా జాతీయ వివక్షతకు గురవుతూ ఆర్థిక సామాజిక రాజకీయ సాంఘిక అభివృద్ధిలో వెనకబడి లంబాడీల అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఎంతో ఉంది అని అన్నారు. దేశంలో బంజారాల జనాభా సుమారు 14 కోట్లు. బంజారా ఆరోగ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ జీవితం బంజారాలకే కాక యావత్ సమాజానికి ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్పిఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ నాయక్, నితిన్ నాయక్, నవీన్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**గార్ల, విశాలభారతి:** ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాపిత కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలంటూ ఈరోజు గార్ల మండల కేంద్రంలో మిత్రపక్షాల కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ. అనంతరం మిత్ర పక్ష రైతు సంఘాలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పోరేట్ మద్దతు విధానాలను వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బందును నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# భారీగా అక్రమ షెడ్ ల నిర్మాణం.

- నోటీసుల పేరుతో అధికారుల కాలయాపన
- పదుల సంఖ్యలో ఫిర్యాదులు
- లంచాలకు అలవాటు పడ్డ అధికారులు
- ఒక్కో షెడ్డు కు లక్ష రూపాయలు అంటు గుసగుసలు ?
- జిహెచ్ఎంసిలో నిద్రపోతున్న విజిలెన్స్ విభాగం
- టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అండతో షెడ్ నిర్మాణమా.?





**ఎల్బీనగర్ విశాలభారతి:** టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షల్లో చేతులు మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పదుల సంఖ్యలో ఫిర్యాదులు ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపానా పోక అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు. భారీ అక్రమ పెద్ద నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా సర్కిల్ పరిధిలోని అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరించడం. వాళ్ళ అవినీతి అక్రమాలకు నిలుపుటద్దంగా మారింది. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ పంకజ, ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఇలాంటి అక్రమ నిర్మానాల వల్ల అనేక అగ్ని ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం. ధనార్జన ధ్యేయంగా అక్రమ సొమ్ముకు అలవాటు పడి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు.ఇప్పటికైన కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో అవినీతిని ప్రోత్సహిస్తుందో వేచి చూద్దాం.అధికారులు డ్యూటీ చేయడం మానేశారా.? నెలనెలా జీతాలు తీసుకొని పైన వచ్చే మామూళ్లతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ జోనల్ పరిధిలోని ఎల్బీనగర్ సర్కిల్ నందు హస్తినాపురం డివిజన్ లో ఇలాంటి అనుమతులు లేకుండా రాఘవేంద్ర హోటల్ ఎదురుగా రెస్టారెంట్ హోటల్ కోసం భారీ అక్రమ నిర్మాణం కోసం యదేచ్ఛగా పనులు జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్ పరిధిలో అధికారులు డ్యూటీ చేయడం మానేశరని కేవలం లంచాలు తీసుకోవడానికి పరిమితమైనరన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ పంకజ పలు సందర్భాలలో తెలిపిన ఇప్పటివరకు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. జోనల్ కమిషనర్, కనీసం ఏరోజైనా సర్కిల్ పరిధిలో పర్యటించి పర్యవేక్షించారంటే అంత సీన్ లేదని స్థానికులు మండిపడుతున్నారు.మరి ఎప్పటికైనా అక్రమ నిర్మాణం భారీ షెడ్ పై సర్కిల్ 4 ఎసిపి,టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ వివరణ కోరగా సర్కిల్ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని నోటీసులు జారీ చేయడం జరిగిందని నిర్మాణ పనులు ఆపాలని చెప్పినం అని సమాధానం ఇచ్చారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపిడివో



**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలానికి నూతన మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ బదిలీపై వచ్చారు. ఆయన బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం నుండి ఎంపిడివో సంతోష్ కుమార్ బదిలీపై భీమ్‌గల్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు ఆయనకు స్వాగతం పలికారు.

# ఆర్మూర్ తహసీల్దార్‌గా గజానన్




**ఆర్మూర్, విశాల భారతి:**
ఆర్మూర్ నూతన తహసీల్దార్‌గా గజానన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీకాంత్ ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం ఏవోగా బదిలీపై వెళ్లారు. నిర్మల్ నుండి నిజామాబాద్ జిల్లాకు వచ్చిన గజానన్ కు ఆర్మూర్ బాధ్యతలు అప్పగించారు



# ఘనంగా సేవలాల్ 285 జయంతి వేడుకలు

**మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్**

**మహబూబాబాద్, విశాలభారతి:** సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద సూర్య చంద్ర సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ అధ్వర్యం లో జరిగిన భోగ్ బండారో కార్యక్రమంలో సాధువలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా.సీతమహాలక్ష్మి ఈ కార్యక్రమంలో లునావత్ అశోక్, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు భీమా నాయక్, రాందాస్ నాయక్, రాజు నాయక్, దాము నాయక్, మంగీలాల్, వీరు నాయక్, నర్సింహ నాయక్, రాంచంద్రు నాయక్, బాలు నాయక్, బిక్షపతి, సురేష్, నవీన్, నరేష్, పద్మ, లక్ష్మి, దేవి, రేద్యా, హరి నాయక్, హతిరాం, మోహన్, వీరన్న, లింగ్యా, సాధువులు బిచ్చు బీచ్చు, సీతారాం, మాలు, బిచ్య, తదితరులు ఉన్నారు.



# జంతువులను వేటాడితే కేసులు

**ఆదివాసి గ్రామాలలో అవగాహన సమావేశాలు**


**పినపాక, విశాలభారతి :** విద్యుత్ తీగలతో అడవి జంతువులను వేటాడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని హెచ్చరించారు. బుధవారం పినపాక మండల పరిధిలో గల వలస ఆదివాసి గ్రామాలలో అటవీ శాఖ అధికారులతో కలిసి ఆమె అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ తీగలతో జంతవులును వేటాడిన వారికి పడే శిక్షలను వివరించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు విద్యుత్ తీగలను అమర్చి జంతువులను వేటడుతున్నారని అది తీవ్రమైన నేరమన్నారు.వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం మూగజీవాలను వేటాడటం నేరమని, విచారణలో నేరం రుజువైతే జరిమానాతో పాటు జైలు శిక్షసైతం ఉంటోందన్నారు. సెర్చ్ లైట్లు ఉన్న, వేటాడే వస్తువులు ఉన్న అందజేయాలని కోరారు . అటవీ జంతువులను వేటాడే వారి సమాచారం తెలిస్తే అందజేయాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ అరుణ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ మేధా హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో శ్రీ మేధా హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మదన్ సురేష్ మాట్లాడుతూ.. ఈ బుధవారం వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు.అనంతరం నూతన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఉచితంగా అక్షరాభ్యాసం నిర్వహించి, ఉచిత అడ్మిషన్ అందించారు. విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదివి మంచి మార్కులు సంపాదించి ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమేద కరస్పండెంట్ మదన్ సురేష్, ప్రిన్సిపాల్ జయరెడ్డి, ఉపాధ్యాయులు అరవింద్, రమాదేవి,అశ్విని, శృతి ,సోనీ, స్రవంతి,అనీషా,రాసగ్న, జ్యోతి,మాధవి,రిషిక,మౌనిక, కీర్తన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వోగా కృష్ణ



**చిట్యాల, విశాలభారతి:** సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చిట్యాల నార్కట్పల్లి ఎమ్మార్వోలు బదిలీపై వెళ్లడం జరిగింది. చిట్యాల నూతన ఎమ్మార్వో గా జి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్ గిరి జిల్లా నుండి చిట్యాలకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎమ్మార్వో దశరథ చందూరు మండలానికి బదిలీ అయ్యారు.



# అభివృద్ధి పథంలో భీమ్‌గల్ మండలాన్ని ముందుంచాలి

**ఎంపిడివో సంతోష్ కుమార్...**

**బాల్కొండ, విశాలభారతి:** బదిలీపై భీమ్‌గల్ మండలానికి వచ్చిన నూతన మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం కుంట శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపిడివో సంతోష్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సహకరించాలని,మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి మన మందరం కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఎల్లవేళలా మీ వెంట ఉంటామని ఏపిఎం కుంట శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం కుంట శ్రీనివాస్, సీనియర్ సిసి పురస్తు నరేష్,సీసీలు రఘుపతి,గంగాధర్ సాయిలు,భాస్కర్ ముత్యం,సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించినభీమ్‌గల్ నూతన తహసీల్దార్



**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలానికి నూతన తహసీల్దార్ గా కే. శ్రీలత బదిలీపై వచ్చారు. బుధవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా లక్మణ్ చందా మండలం నుండి ఎమ్మార్వో శ్రీలత బదిలీపై భీమ్‌గల్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
7
గురువారం,
15.02.2024
హైదరాబాద్



# ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ అర్వింద్

**బాల్కొండ, విశాలభారతి:** ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ ప్రారంభించారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గం మెండోరా గ్రామంలో నోముల సాయి రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నోముల సాయి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి,రోగులకు మెరుగైన సేవలు అందజేయాలని ఎంపీ అర్వింద్ కోరారు. అలాగే శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని,అదే గ్రామంలోని శివకేశవ ఎఫ్పివోను ఆయన సందర్శించారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పిప్రి(జె) గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ, ఎంపిటిసి సరితస్వామి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు.అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరిగెల జనార్ధన్, విఘ్నేష్,మురళీ,తదితరులు పాల్గొన్నారు.



# నూతన గదులను ప్రారంభించిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జాంబీ హనుమాన్ వద్ద బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాఠశాలలో నూతనంగా నిర్మించిన వేదిక, భోజనశాల గది, ఇతర గదులను ప్రారబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన నుండి ఈ పాఠశాలను తెలంగాణలో మోడల్ గా చేయాలి అని అనుకున్నట్లు తెలిపారు.కానీ బాలికలు చదివే దగ్గర కనీసం బాత్రూమ్ లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటి నుండి ఏ ఇబ్బంది ఉండదని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన బాత్రూమ్,ఇతర నిర్మాణలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,బీజేవైఏం నాయకుడు మందుల బాలు , నరేశ్ తదితరులు, పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా హతిరామ్ నాయక్



**మరిపెడ, విశాల భారతి:** మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్గా బుధవారం రోజు సీఐ హతిరామ్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాజు బదిలీపై వెళ్లడంతో వరంగల్లో పనిచేస్తున్న హతిరామ్ నాయక్ మరిపెడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు.



# మంత్రి వెంకటేట్ రెడ్డి ఆర్థిక సాయం

**2లక్షల సాయం అందజేత**

**నల్లగొండ, విశాలభారతి:** నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పనిచేస్తు మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా విధుల్లో భాగంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు. అధైర్య పడద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు ఇవ్వాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి**



**సూర్యాపేట,విశాలభారతి :** ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుదవారం సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాల ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు, పేషంట్ కేర్, స్వీపర్, సెక్యూరిటీ కార్మికుల సమావేశం ప్రభుత్వ వైద్యశాల అవరణలో జరిగింది.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు విపరితంగా పెరుగుతున్నాయని, కష్టపడి పని చేస్తున్న కార్మికులకు 10,500 రూపాయలతో కుటుంబాలు ఎలా గడుస్తాయని నెమ్మాది విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా పాలకులు అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. కాంట్రాక్టర్ లు పిఎఫ్, ఇఎస్ఐ లు అమలు చేయకుండా దాట వేస్తున్నారని, దీని వల్ల కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని , ప్రభుత్వా పథకాలు కార్మికులకు వర్తింప చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులుగా మార్చారని అయన వాపోయారు. ఎనిమిది గంటల పని లేకుండా పోతుందనీ,12 గంటల పని చేసి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే ప్రయత్నం మోడీ ప్రభుత్వము చేస్తోందని ఆయన అన్నారు. ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్తంగా జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్ లో ప్రభుత్వ వైద్యశాల లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాల ని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగ భూషణం, ప్రసాద్, రజీయ్యా, శ్రీను, రమణ, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.



# పాటశాలలో వసంత పంచమి వేడుకలు

చౌటుప్పల్, విశాలభారతి: పట్టణంలోని త్రినిటీ విద్యా సంస్థలు వసంత పంచమి పురస్కరించుకొని 150 మంది చిన్నారులకు త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల గారు, చైర్మన్ కే వి బి కృష్ణ రావు గారు తల్లిదండ్రుల సమక్షంలో శాస్త్రోచకంగా అక్షరాభ్యాసాన్ని ట్రినిటీ విద్యాసంస్థల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు శివరాణి, శ్రీ వాణి ,మంజుల ,జ్యోతి ,కొండమ్మ ,లోవ కుమారి ,స్వరూప భార్గవి స్వప్న, సునీత శ్రీదేవి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# ఈ బడ్జెట్ తో రైతుకు మేలు

**కాంగ్రెస్ పార్టీ మునగాల మండల INTUC అధ్యక్షుడు పచ్చిపాల శ్రీను**



**మునగాల, విశాలభారతి:** కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి ప్రజలకు మేలు జరిగేలా బడ్జెట్ కేటాయింపులు చేపట్టారని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ INTUC అధ్యక్షుడు పచ్చిపాల శ్రీను అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు రూ 53. 196 కోట్లు బడ్జెట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది అన్నారు. ఇళ్ల నిర్మాణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే రైతులకు రు 2 లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పడం వ్యవసాయానికి భారీగా నిధులు కేటాయించడం అన్నదాతలకు ఇతర వర్గాలకు ఊరాటానిస్తుంది అని చెప్పారు. కోదాడ నియోజకవర్గం మునగాల మండలంలోనూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి నాయకత్వంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.



# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కవితమ్మ

**మహబూబాబాద్, విశాలభారతి:** మున్సిపాలిటీ కేంద్రంలో నాగేంద్రస్వామి వారి ఆలయంలో విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవితమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసము కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ కే.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చిన్న జీయర్ స్వామి శిష్యులు యోగేష్ ప్రభు, చెర్వుగట్టు దేవస్థానం ప్రధానర్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రథమంగా తల్లిదండ్రులను పాదాభివందనం చేసుకోవాలి అలాగే తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం పొందిన గురువుల పట్ల కృతజ్ఞతా భావంతో మెలగాలని అన్నారు ముఖ్యంగా పాఠశాలలో గురువులు బోధించే విద్యా బోధనను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యంగా ఈరోజు వసంత పంచమి అంటే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టిన రోజు సందర్భంగా అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు యాదగిరి, పండితులు రాజేష్ శర్మ, శుభం మిశ్రా, ఉపాధ్యాయులు జే మల్లేష్, మోయిన్,వరదరాజన్,శేఖర్,శ్రీనివాస్స,జానకి రాములు, సత్యం ,సత్యవతి, లావణ్య, పుష్పలత రాణి, బాలమణి, సంధ్య, అరుణ,రాధిక,వి జ్యోతి,ఆర్ జ్యోతి, శివాని, ప్రసన్న,సౌమ్య,రజిత,దివ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# వ్యాపార వర్గాలకు సమ్మె నోటీసులు

**ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ సహకారం అందించండి**

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలో ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయటం కోసం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్, హోటల్ అసోసియేషన్ కార్యదర్శి వాసు, ఆర్టీసీ డిఎం, మినీ హోటల్స్ యూనియన్ అధ్యక్షులు జిందా ఆల్ పెట్రోల్ బంక్ యజమానులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సరేళ నరేష్, టిడిపి రాష్ట్ర నాయకులు ఎస్.కె అజీమ్, ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు శివ ప్రశాంత్, సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వైవి రామారావు పాల్గొన్నారు.




# లాఠీ చార్జిని ఖండించండి

**నూతనకల్, విశాలభారతి:** రైతన్న సమస్యలను పరిష్కరించాలని మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నిన్న ఢిల్లీలో ర్యాలీ చేస్తున్న రైతులపై బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ ధమనకాండను ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. ఈసందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటలాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ, రైతాంగ,కార్మిక సంఘాల డిమాండ్లను నెరవేర్చాలని ఈ నెల 16న జాతీయ గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వారన్నారు. రైతులకు మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్కరణ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతు పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించే పరిస్థితుల్లో లేరని కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని పని గంటల విధానం పెంపొందిస్తుందని వారన్నారు. ఈ సమావేశంలో సందీప్ సిద్ధార్థ, వరుణ్ కుమార్, అనిల్, శివ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్**

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఏఐటీయూసీ తో పాటు 10 జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరగబోయే "దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్" కు సంబంధించిన గోడ పత్రికలను కార్మికులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల రక్షణలో ఘోరంగా విఫలమైందని అన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కనీస ప్రయోజన కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని , 44 రకాల శ్రామిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి వేసిందని , ఫలితంగా కార్మిక వర్గ ప్రయోజనాలకు బదులుగా యాజమాన్యాల కు ప్రయోజనకారిగా మారిందని ఆయన అన్నారు. 2014వ సంవత్సరంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని... ప్రతి భారతీయుని అకౌంట్లో 15 లక్షల రూపాయలను జమ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని , కార్మిక వర్గ ప్రయోజనాలు కనీసం కూడా పట్టించుకోలేదని ఆయనన్నారు. దేశంలో 40 కోట్ల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులు కనీస హక్కులు , సౌకర్యాలు లేక యాజమాన్యాల దోపిడీకి ప్రైవేటు ప్రభుత్వాల శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన అన్నారు. దేశంలో సుమారు 75 కోట్ల మంది ప్రజలు రోజుకు మూడు పూటల తిండి కూడా తినలేని దీనస్థితిలో ఉన్నారని , ఒకపక్క దేశానికి వెన్నెముక అయిన రైతులూ, పారిశ్రామిక ఉత్పత్తుల రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని , మరొకపక్క అదానీ , అంబానీ లాంటి ధనికులు మాత్రం కుబేరులుగా మారుతూ.. ప్రపంచ ధనికుల స్థానానికి పోటీ పడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, సివిల్ సప్లై హమాలి యూనియన్ అధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, నాయకులు రామలింగయ్య, రెహ్మాన్, శ్రీకాంత్, బాబు, లింగస్వామి, మల్లేష్, నర్సింహా, ఈశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ గ్రామాలు

- ప్రజలకు ఇప్పటికీ చేదు అనుభవమే
- నాలుగు కిలోమీటర్ల ప్రయాణం నరకయాతన



**మణుగూరు విశాలభారతి:** మండలంలో గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఉన్నాయంటే నమ్మశక్యం కాదు కానీ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కమలాపురం గ్రామంలో అభివృద్ధి గత 30 సంవత్సరాల నుండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మణుగూరుని 2005వ సంవత్సరంలో గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మార్చారు. ఇప్పటికీ 22 సంవత్సరాలు కావస్తున్న మణుగూరు మున్సిపాలిటీ నా లేక గ్రామ పంచాయతీ నా కమలాపురం, చినరాయిగూడెం గ్రామ ప్రజలు తెలుసుకోలేకపోతున్నారు. 2005వ సంవత్సరంలో గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో మణుగూరు మండలానికి పక్కనే ఉన్న గ్రామం కాబట్టి ఎంతో అభివృద్ధి చెందుతుందని అనుకున్న ప్రజలకు ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతున్నది. ఎన్నిసార్లు అధికారుల దగ్గరికి వెళ్ళి అయ్యా మా బాధ ఇది మా గ్రామ పరిస్థితి ఇది అని మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఏజెన్సీ ప్రాంతంలో మున్సిపాలిటీ వద్దని హైకోర్టు ఆశ్రయించి సుదీర్ఘ పోరాటం తర్వాత హైకోర్టు స్టే 2005 సంవత్సరం నుంచి నేటికి కొనసాగుతున్నట్లు ఈ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. పేరుకే మున్సిపాలిటీ కానీ అభివృద్ధి మాత్రం శూన్యమని ఇక్కడ ప్రజల కనీస అవసరాలు తీర్చుకోలేని దీనస్థితిలో కాలం వెలదీస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మణుగూరు మున్సిపాలిటీకి 2023 వ సంవత్సరానికి గాను 20 కోట్లు మంజూరు చేశారు. 20 కోట్లు మంజూరు కావడంతో ఈ గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఆ గ్రామాలకు ఇప్పటికైనా అభివృద్ధి చెందుతాయని మా కష్టాలు తీరిపోతాయని అనుకున్నారు. కానీ మళ్ళీ వారికి గత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మొండి చేయే చూపించారు.

# బందును జయప్రదం చేయండి

- లింగస్వామి



**చిట్యాల, విశాలభారతి:** బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఫిబ్రవరి 16న జరుగు "దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బందు"ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందుల పాలు గురిచేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేయగా రైతాంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం కాలం పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం చేసి మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని కార్మిక రంగాన్ని దెబ్బతీసి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వ తేదీ వరకు వివిధ రూపాల్లో కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించి తద్వారా దేశ రాజ్యాంగాన్ని లౌకికవాదాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జిట్ట నగేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, సిరిపంగి యాదయ్య, హెచ్చు సైదులు, మేడి శంకరయ్య, మాంకాళి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ గా అన్వర్ హుస్సేన్

శాలిగౌరారం,విశాలభారతి: మండల నూతన తహసిల్దార్ గా మహమ్మద్ అన్వర్ హుస్సేన్ బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. శాలిగౌరారం లో పని చేసిన బి పాల్ సింగ్ మేడ్చల్ మల్కాజ్ గిరికి బదిలీ కావడంతో వారి స్థానంలో హైదరాబాదులో ఆర్ డి ఓ కార్యాలయంలో డి ఏ ఓ గా విధులు నిర్వహిస్తున్న అన్వర్ హుస్సేన్ ని శాలిగౌరారం తహసిల్దార్ గా నియమించారు.



# మేడిగడ్డ పాపం బిఆర్ ఎస్ పార్టీదే

- కాసం వెంకటేష్

**చిట్యాల, విశాలభారతి**: మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం అన్నారు. బిజెపి విజయ్ సంకల్పయాత్ర సన్నాఫ్ సమావేశంలో భాగంగా చిట్యాల పట్టణంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ అధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవినీతితో అభివృద్ధిలో వెనుకబడిందని ప్రభుత్వాలు మారితే పరిస్థితులు మారుతాయని ప్రజలు ఓటు వేస్తే పోయి మీద నుండి పెనం మీద పడ్డట్టు అయిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రోకర్ల పార్టీ అని ఎద్దేవా చేశారు.ఏ ఆర్ ఎం బి కి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మేడిగడ్డ పై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అడిగి ముఖ్యమంత్రి అయ్యాక సిట్టింగ్ జడ్జితో విచారణ అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 60 పథకాలు 420 హామీలను ఇచ్చిందని కానీ నేటికీ ఒక్క హామీ మాత్రమే నెరవేర్చిందని విమర్శించారు. శ్వేత పత్రాలు తీయడం కాదని అందులోని విషయాలపై విచారణ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిజెపితోనే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బిజెపి హయాంలోనే దేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా ఎదుగుతుందని బిజెపి పాలన తోనే దేశ అభివృద్ధి పిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో విజయ్ సంకల్పయాత్ర పిబ్రవరి 20నుండి ప్రారంభించి ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని అన్నారు.అసెంబ్లీ ప్రబారి డా. రవి నాయక్, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలీ ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, పొట్లపల్లి నరసింహ, కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్ గోశిక వెంకన్న, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్యాపేట ఎంపిడివో గా బాలకృష్ణ

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట ఎంపిడివో గా జి. బాలకృష్ణ బుధవారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం లో భాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎంపిడివోల బదిలీల్లో భాగంగా ప్రస్తుతం సూర్యాపేట ఎంపిడివో గా పని చేస్తున్న శ్రీనివాస్ రావు నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కు బదిలీ కాగా నల్గొండ జిల్లా నుండి బాలకృష్ణ బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో బాలకృష్ణ కు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.



# టాటా మ్యాజిక్ ద్విచక్ర వాహనం ఢీ

- మేడారం వెళుతుండగా ప్రమాదం
- ముగ్గురుకు గాయాలు

**పినపాక, విశాలభారతి :** గోపాలరావుపేట గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం గోపాలరావు పేట గ్రామం వద్ద ద్విచక్ర వాహనం టాటా మ్యాజిక్ ఢీకొన్నాయి. తూర్పాక గ్రామం నుండి మేడారం వెళుతున్న మ్యాజిక్, కరకగూడెం నుండి మణుగూరు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులకు, మ్యాజిక్ లో ఒక బాబుకు ముగ్గురుకు గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టాటా మ్యాజిక్ పక్కనే ఉన్న ఇంటిని సైతం ఢీకొన్నది. ఇంటి ముందు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన వారిని 108 సహాయంతో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదంపై విచారణ చేపట్టారు.



# చేయూతతో పోలీస్ కుటుంబాలకు అండ

- ఎస్పి, రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి**: పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే ఐపీఎస్ అన్నారు. సూర్యపేట జిల్లా ఆర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు గారు ఆకాలంగా మృతిచెందారు. పోలీసు కుటుంబ సంక్షేమంలో భాగంగా సైదులు కుటుంభ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం నందు బుధవారం ఎస్పీ అందచేశారు. చేయూత పథకానికి ప్రతి నెల విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, ఆర్ ఎస్ ఐ అశోక్ ఉన్నారు.



# హోమియో క్లినిక్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

**సూర్యాపేట, విశాలభారతి**: సకల వ్యాధులకు నివారణ ఉపాయంగా హోమియో క్లినిక్ పనిచేస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బేబీ స్కూల్ ఎదురుగా హోలీ స్టిక్ సెంటర్ హోమియో క్లినిక్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా హోమియో క్లినిక్ డాక్టర్ సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ సూర్యపేట జిల్లా ప్రజలకు హోమియో వైద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు ఈ హోలిస్టిక్ హోమియో క్లినిక్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ హోమియో క్లినిక్ లో చిన్నపిల్లలతో పాటు అన్ని వయసుల వారికి మానసిక సమస్యలు, ఆర్టిజన్ క్లియర్, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధులకు హోమియో దొర వైద్యం చేయడం జరుగుతుందన్నారు. అలాగే చైల్డ్ కౌన్సిలింగ్ తో పాటు చిన్నపిల్లలకు మాటలు తడబడడం, భయపడడం వంటి సమస్యలను నివారించడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజలు ఈ హోలీ స్టిక్ సెంటర్ హోమియో క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేనారెడ్డి, చంచల శ్రీనివాస్, అబ్దుల్ రహీం, డాక్టర్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్, విశాలభారతి**: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ఆర్టిసి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జానీ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని వినాయక స్టీలు దుకాణం నందు ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్,కొరియర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాల నుండి సుదూర ప్రాంతాలకు మీ వస్తువులను పార్సిల్ లను త్వరగా చేర్చేందుకు మండల కేంద్రంలో సర్వీస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అతి తక్కువ ధరలో మీ విలువైన వస్తువులను సుదూర ప్రాంతాలకు పంపించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ విషయమై కాంటాక్ట్ పర్సన్ ఎర్రోజు నాగేంద్ర చారి (9701252097)నీ సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, లింగయ్య,శ్రీను,లోకేష్, పరమేష్,లింగాచారి,భరత్ తదితరులు ఉన్నారు.



# కోదాడ డిఎస్పిగా శ్రీధర్ రెడ్డి

**కోదాడ, విశాలభారతి:** కోదాడ డిఎస్పీగా మామిళ్ళశ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి విష్ణు బోట్ల హరిప్రసాద్ శర్మ వేద పండితులతో కలిసి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారి కార్యాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం కోదాడ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.



# జవాన్ల త్యాగం మరువలేనిది

**తొర్రూరు, విశాలభారతి:** జమ్మూ కాశ్మీర్ పుల్వామ లో 2019లో దాయాది పాక్ దొంగ చాటుగా 22మంది వీర జవాన్లను బలిగొన్న సంఘటన చాలా దురదృష్టకరమని,ఆ అమర జవాన్లకు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అమర జవాన్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ పుల్వామ అమర వీరుల త్యాగం మరువలేనిది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు పుల్వామ దుర్ఘటనకు వెంటనే పాక్ లోని టెర్రరిస్టు శిబిరాల పై సర్జికల్ స్ట్రైక్ చేసి వారిని అంతం చేసి ప్రతీకారం తీర్చుకుని ,పాక్ వెన్ను లో వణుకు పుట్టించాడని తెలిపారు.నరేంద్ర మోడీ గారు దేశ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు అని, సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి శత్రు దేశాలు మన పై ఒక రాయి వేస్తే వారిపై పది రాళ్ళు వేసి వారిని అంతం చేసే వరకు వదలకుండా ఆదేశాలు జారీచేశారు అని తెలిపారు. ధేశ రక్షణకు అత్యదిక నిధులు కేటాయించి ధేశ రక్షణలో రాజీ లేని పోరాటం చేస్తున్నారు అని తెలిపారు. పుల్వామ అమర వీరుల త్యాగం మరువలేనిది అని,వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ క్రృషి చేయాలని పిలుపునిచ్చారు. పిబ్రవరి 14 అనగానే ప్రేమికుల రోజు పేరు తో విచ్చలవిడితనానికి పాల్పడుతూ,ప్రేమ పేరుతో తమ బంగారు జీవితాలను బుగ్గి పాలు చేఏసుకుంటున్నారని,విదేశీ విష సంస్కృతి ని విడనాడి నిజమైన ప్రేమికులుగా ధేశ హితం కోసం పని చేయాలని కోరారు . కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు కస్తూరి పులేందర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, కాగు నవీన్,విజయ్ కుమార్, రాజకుమార్,తాటి జగదీష్, శివసాయి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ ను అరెస్టు చేయాలి



సూర్యాపేట, విశాలభారతి: నేరేడుచర్ల లో పిఎసిఎస్ సంఘం లో జరిగిన అవకతవకలపై బుధవారం సహకార సంఘం డైరెక్టర్లు రైతులు , బీజేవైఎం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. 202021 సంవత్సరంలో ధాన్యం బి కె పి ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసినారని, ఇట్టి దాన్యం సంఘ పరిధిలో ఉన్న రైతుల నుండి కొనుగోలు చెయ్య వలసి ఉండగా సంఘ చైర్మన్ మిల్లు యజమాన్యం వారితో కుమ్మక్కయి 1,25,772 బస్తాల ధాన్యం సంఘ పరిధిలో రైతులకు కాకుండా వేరే రైతుల పేర్ల పై సంబంధిత బిల్లులను తయారు చేసి ఇట్టి సొమ్మును స్వాహా చేసినట్టు వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలోనూ అనేక సందర్భాలలో ఫిర్యాదు చేయడం జరిగినదని, ఈ విషయంపై డైరెక్టర్లు అధ్యక్షుడి ని అడగగా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని తెలియజేశారు. ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి మాజీ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణను వేగవంతం చేయాలని సహకార సంఘం డైరెక్టర్లు, రైతుల తరపున బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ దోసకాయల ఫణి నాయుడు, పెనుగొండ రవివర్మ రాపర్తి హరిప్రసాద్, నల్ల గంతుల వెంకటేశ్వర్లు జాయింట్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.



# ఎంపీడీవో గా సునీత

**నూతనకల్, విశాలభారతి:** నూతన ఎంపీడీవో గా పి.సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఇందిరా మోట కొండూరుకు బదిలీ కాగా కట్టంగూర్ లో పని చేస్తున్న సునీత బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణ,ఎంపీ ఓ శశికళ, ఏపీఓ శ్రీ రాములు, సీనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు.




# పుల్వామా అమరవీరులకు నివాళులర్పించిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్ ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్ర బృందం పుల్వామా స్మారక ప్రదేశాన్ని సందర్శించింది. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై భారత భద్రతా సిబ్బందిని తీసుకువెళుతున్న వాహనాల కాన్వాయ్‌పై జరిగిన ఉగ్ర దాడిలో40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. ఉగ్రదాడిలో అమరులైన సీఆర్పీఎఫ్ జవాన్లకు వరుణ్ తేజ్, చిత్ర బృందం ఘనంగా నివాళులర్పించారు. ఆపరేషన్ వాలెంటైన్ భారతదేశం వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాల స్ఫూర్తితో నిజమైన సంఘటనల ప్రేరణతో రూపొందించారు. ఇది దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్. మన వైమానిక దళ వీరుల అసమానమైన స్ఫూర్తిని, పోరాటాన్ని, భయంకరమైన వైమానిక దాడులలో ఎదుర్కొన్న సవాళ్లను అద్భుతంగా చుపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. గ్రిప్పింగ్ టీజర్, వందేమాతరం, గగనాల చార్ట్ బస్టర్ సాంగ్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంతో వరుణ్ తేజ్ బాలీవుడ్ డెబ్యు చేస్తున్నారు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్‌గా కనిపించనున్నారు.



# 'టిల్లు స్క్వేర్' ట్రైలర్ విడుదల

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందుకున్నాడు. అలాగే ఆ సినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మరిచిపోలేరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నాయి. 'డీజే టిల్లు'లో సిద్ధు పలికిన "అట్లుంటది మనతోని" వంటి పలు మాటలు.. టిల్లు అభిమానులతో పాటు సామాన్యులలో కూడా రోజువారీ సంభాషణలుగానూ మారిపోయాయి. 'డీజే టిల్లు' అద్భుతమైన విజయాన్ని సాధించడంతో, టిల్లు పాత్రతో మరోసారి వినోదాన్ని పంచాలన్న ఉద్దేశంతో ఈ చిత్రానికి సీక్వెల్‌ను రూపొందించాలని చిత్ర బృందం నిర్ణయించుకుంది. అదే 'టిల్లు స్క్వేర్'. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి.. టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. 'డీజే టిల్లు' తరహాలోనే వినోదాత్మకంగా, టిల్లు శైలి సంభాషణలతో ఈ చిత్రం సాగనుంది. ఈ సీక్వెల్ తో మొదటి భాగానికి రెట్టింపు వినోదాన్ని అందిస్తామని చిత్రం బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లోని శ్రీరాములు థియేటర్‌లో 'టిల్లు స్క్వేర్' ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. "టిల్లు" ఫిల్మ్ ఫ్రాంచైజీ నుండి ఈ చిత్రం మరో భారీ బ్లాక్ బస్టర్ ఎంటర్టైనర్ ను అందించడానికి సిద్ధంగా ఉందని ట్రైలర్ తో స్పష్టమైంది.



# 'మిస్టర్ బచ్చన్' మంచి వాలెంటైన్స్ డే స్పెషల్ పోస్టర్


మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో చేస్తున్న 'మిస్టర్ బచ్చన్'లో ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే తో అందమైన లవ్ ట్రాక్ ఉంటుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ రవితేజ, భాగ్యశ్రీ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నట్లు చూపించే రొమాంటిక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రూపొందిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటివలే చిత్ర యూనిట్ కారంపూడిలో షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సంబధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# శ్రీలీలకు మంచి లాభమే..

సంక్రాంతికి రిలీజ్ అయిన సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం సినిమా థియేటర్స్ లో ఏవరేజ్ టాక్ సొంతం చేసుకుంది సంక్రాంతికి రిలీజ్ అయిన సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం సినిమా థియేటర్స్ లో ఏవరేజ్ టాక్ సొంతం చేసుకుంది. అయితే మూవీలో కుర్చీ పడతపెట్టి సాంగ్ పెద్ద హిట్ అయ్యింది. అందులో డాన్స్ బీట్స్ కూడా సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు కెరియర్ లో కష్టపడి డాన్స్ బీట్స్ ఎక్కువగా చేసిన మూవీ గుంటూరు కారం అని చెప్పాలి. కావాలని కంప్లీట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శ్రీలీలతో పోటీపడి డాన్స్ చేయడానికి మహేష్ బాబు ఈ చిత్రంలో ప్రయత్నం చేశారు. ఆమె డాన్స్ టాలెంట్ గురించి ప్రీరిలీజ్ ఈవెంట్ లో మహేష్ బాబు ప్రత్యేకంగా ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. ఈ మూవీలో రెండు సార్లు శ్రీలీల తన డాన్స్ టాలెంట్ ని చూపిస్తుంది. ఇటీవల ఈ మూవీ ఓటీటీలో ఐదు భాషలలో రిలీజ్ అయ్యింది. నెట్ ఫ్లిక్స్ లో ప్రస్తుతం గుంటూరు కారం మూవీ ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. దానికి కారణం శ్రీలీల డాన్స్ పెర్ఫార్మెన్స్ కూడా. అలాగే ఫ్యామిలీ ఆడియన్స్ కి మూవీ కనెక్ట్ అయ్యింది. ఆదికేశవ, స్కంద, ఎక్స్ట్రార్డినరీ మెన్ సినిమాలతో మూడు డిజాస్టర్ లు గత ఏడాది ఆమె ఖాతాలో చేరాయి. భగవంత్ కేసరి హిట్ అయిన శ్రీలీలకి యాక్టింగ్ పరంగా ఆ మూవీ పేరు తీసుకొచ్చింది. అయితే గుంటూరు కారం సినిమా ఏవరేజ్ అయిన కూడా శ్రీలీల క్రేజ్ అమాంతం పెంచేసిందని చెప్పాలి. ఇప్పటికే టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ గా నెంబర్ వన్ చైర్ వైపు ఈ బ్యూటీ దూసుకుపోతోంది. గుంటూరు కారం సినిమా ఇప్పుడు ఇతర భాషలలో కూడా ఆమె క్రేజ్ ఇమేజ్ ని పెంచేసింది. ఫ్యూచర్ లో తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా శ్రీలీల స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ ఒకటి ఉంది. అలాగే రెండు, మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. గౌతమ్ తిన్ననూరి, విజయ్ దేవరకొండ మూవీలో శ్రీలీల హీరోయిన్ కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయితేనే ఈమె ఉందో లేదో అనేది తెలుస్తుంది.




# 'హరోం హర' టైటిల్ ట్రాక్ విడుదల



హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర విడుదలకు సిద్ధమవుతోంది. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ చిత్రం సుధీర్ బాబును మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ అందరినీ ఆకట్టుకుంది. మేకర్స్ ఇప్పుడు ఫస్ట్ సింగిల్ హరోం హరను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. చైతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ ఎనర్జిటిక్ నెంబర్ దైవిక శక్తి అనుభూతి అందిస్తోంది, ఇది ఓ ఫెరోషియస్ హీరో అద్భుత కథ. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని ఈ పాటకు పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు, దీనికి అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ తో ఆకట్టుకున్నారు. స్వరకర్త చైతన్ భరద్వాజ్ స్వయంగా ఎడిషనల్ వోకల్స్ అందించారు. పాటలో సుధీర్ బాబు బ్రూటల్ గా కనిపించారు. విజువల్స్ టాప్‌నాచ్ గా ఉన్నాయి. ఈ సినిమాలో సుధీర్ బాబుకు జోడిగా నటిస్తున్న మాళవిక శర్మ కూడా ఈ పాటలో కనిపించింది. కంపోజిషన్, లిరిక్స్ , వోకల్స్, విజువల్స్ అన్నీ అద్భుతంగా వున్న ఈ ట్రాక్ చార్ట్‌బస్టర్ గా అలరుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేశం లేదు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే హరోం హర కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు చెప్పనున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రానికి ది రివోల్ట్ అనేది ట్యాగ్ లైన్.

# మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి సినిమా టైటిల్ '8 వసంతాలు'

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ హై బడ్జెట్‌లో స్టార్ హీరోల సినిమాలను నిర్మించడంతో పాటు, ఆసక్తికరమైన వినూత్నమైన కాన్సెప్ట్‌లతో కూడిన చిత్రాలనీ రూపొందిస్తున్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా ఫణీంద్ర నర్సెట్టితో కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అవార్డ్ విన్నింగ్ బ్లాక్ బస్టర్ షార్ట్ ఫిల్మ్ మధురం తీసి, విమర్శకుల ప్రశంసలు అందుకుని, 'మను' సినిమాతో తన ఫీచర్ ఫిల్మ్ దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఫణీంద్ర నర్సెట్టి '8 వసంతాలు' అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నాడు.




8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్', ఈ న్యూ ఏజ్ రోమాన్స్ డ్రామా, ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది. టైటిల్, టైటిల్ పోస్టర్‌తో దర్శకుడు తన వినూత్న కోణాన్ని చూపించాడు. "365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం... అదే అనుభవాలతో కొలిస్తే, ఒక వసంతం" అని పోస్టర్‌లో ఉంది. టైటిల్ పోస్టర్‌లో వర్షంలో తడుస్తున్న గులాబీ కనిపిస్తుంది.

# ఏప్రిల్ 5న 'శశివదనే'



'పలాస 1978'లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్నారు రక్షిత్ అట్లూరి. అలాంటి రక్షిత్ అట్లూరి ప్రస్తుతం పూర్తి ప్రేమ కథా చిత్రంతో రాబోతోన్నారు. రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి హీరోయిన్‌గా 'శశివదనే' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రచయిత, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన చేసిన ఈ చిత్రాన్ని అహితేజ బెల్లంకొండ నిర్మించారు. ఇది AG ఫిల్మ్ కంపెనీ, SVS స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. శశి వదనే సినిమాకు సంబంధించిన ప్రతీ అప్డేట్ అందరినీ ఆకట్టుకుంది. టీజర్‌తో ఈ చిత్రం ఎలా ఉంటుంది.. మళ్లీ గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ సైతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఏప్రిల్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. 'మనసులో పుట్టే ప్రేమ మచ్చలేనిదైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే' అనే డైలాగ్ ఆ పోస్టర్ మీద హైలెట్‌గా నిలిచింది. ఆ డైలాగ్దతో సినిమా సారాన్ని చెప్పేశారు. శశివదనే స్వచ్ఛమైన గ్రామీణ ప్రేమ కథగా ప్రేక్షకుల ముందుకు. ఏప్రిల్ 5న రానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.